మీకు అస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 294 విశాఖపట్టం, 15 సెప్టెంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

పారిశ్రామిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

విశాఖపట్టం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లాల వైఎస్ఆర్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం వైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. కంకటాల మల్లిక్ నేతృత్వంలో విశాఖ పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయిక నగరంలోని ఓ హోటల్లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖకు పరిపాలన రాజధాని వస్తున్న సందర్భంలో నగరానికి మరిన్ని హంగులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇందులో భాగంగా విశాఖ బీచ్ ను బొంబాయి తరహాలో అభివృద్ధి చేయనున్నామని తెలియజేశారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి కావలసిన ఎన్.ఓ.సి వచ్చిందని దనరాకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని సుబ్బారెడ్డి తెలియజేశారు. విశాఖ పరిపాలన రాజధాని రూపుదిద్దుకుంటున్న తరుణంలో ఏర్పాటుకానున్న ఎయిర్ పోర్ట్ పనులు పూర్తి చేయాలని, కపీసం మొదటి దశ పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేయాలని సదరు నిర్మాణ సంస్థను కోరినట్లు ఆయన తెలియజేశారు. నగరాన్ని మరింత ప్రగాతంగా ఉంచడంతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు. విశాఖను పరిపాలన రాజధాని చేయడం పై ఇక్కడి ప్రజల్లో కొన్ని అపోహలు వున్నాయని వాటిని తొలగించుకోవాలని సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ విశాఖపట్టం భవిష్యత్తు అవసరాలు, అభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తల నుంచి సూచనలు సలహాలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని ఏర్పాటుకు ఏ నగరం సరైనది అన్న ప్రశ్న తలెత్తినపుడు అందరూ విశాఖ వైపు చూశారని అన్నారు. దేశంలోని టాప్ టెన్ నగరాల్లో విశాఖ ఒకటి అని, అటువంటి విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా చేయడానికి ఇక్కడి పెద్దలు అంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఆనక్షి ఉన్న వారి దగ్గర్నుంచి ప్రతిపాదనలు కోరుతున్నామని మంత్రి అమర్ నాథ్ తెలియజేశారు. ఇదిలా ఉండగా విశాఖపట్టం నుంచి తిరుపతికి ఒకే ఒక విమానం ఉందని,ఈ విమానంలో తిరుపతి వచ్చిన వారికి సుపథం లేదా బ్రేక్ దర్శనం లభించేటట్లు చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డిని మంత్రి అమర్ నాథ్ కోరారు.

మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు 12 ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. విశాఖ బీచ్ నుంచి భోగాపురం వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అలాగే మెట్రో రైలుకు అవసరమైన డి.పి.ఆర్. సిద్ధమైందని తెలియజేశారు. విశాఖపట్టం ట్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్

(మిగతా 2లో)

200కోట్ల విలువచేసే హెరాయిన్ సీజ్!!

భారతదేశంపై పాకిస్తాన్ కుట్రలు చేస్తూనే ఉంది. భారతదేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను భారతదేశంలోకి పంపే ప్రయత్నం చేయడమే కాకుండా పాకిస్తాన్ నుంచి భారీగా మాదకద్రవ్యాలను భారత్లోకి పంపించే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాలతో భారత జలాల్లోకి ప్రవేశించిన పాకిస్తాన్ బోటును గుజరాత్ తీరం జకావ్ నుంచి 33 నాటికల్ మైలు వద్ద కోస్ట్ గార్డు అధికారులు పట్టుకున్నారు.

గుజరాత్ తీరంలో 40కిలోల హెరాయిన్ స్వాధీనం గుజరాత్కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, ఇండియన్ కోస్ట్ గార్డ్తో సంయుక్త ఆపరేషన్లో గుజరాత్ తీరంలో అరేబియా సముద్రంలో పాకిస్తాన్ ఫిషింగ్ బోట్ నుండి 200 కోట్ల రూపాయల విలువైన 40 కిలోల హెరాయిన్ను స్వాధీనం చేసుకున్నారు. భారత జలాల్లో ఆరు మైళ్ల దూరంలో ఉన్న పడవలో ఉన్న పాకిస్తాని జాతీయులు ఆరుగురు సిబ్బందిని కూడా ఏజెన్సీలు అదుపులోకి తీసుకున్నాయి.

పాకిస్తాన్ కు చెందిన బోట్ ను పట్టుకున్న కోస్ట్ గార్డ్ మరియు ఏటీఎస్ సంయుక్త బృందం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, కచ్ జిల్లాలోని జఖౌ నౌకాశ్రయానికి సమీపంలో కోస్ట్ గార్డ్ మరియు ఏటీఎస్ సంయుక్త బృందం సముద్రం మధ్యలో డ్రగ్స్ తో వెళ్తున్న ఫిషింగ్ బోట్ను అడ్డుకుంది. ఇండియన్ కోస్ట్ కార్డు కు చెందిన 2 ఫాస్ట్ ఎటాక్ బోట్లు పాకిస్తాన్ బోట్ ను పట్టుకున్నాయి. గతంలో కూడా ఇటువంటి ప్రయత్నాలు అనేకం జరిగాయి. మాదకద్రవ్యాల రవాణాకు గుజరాత్ తీరం ప్రాధాన్య మార్గంగా మారినందున, రాష్ట్ర యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ మరియు కోస్ట్ గార్డ్ మరియు ఇతర ఏజెన్సీలు గతంలో కూడా ఇటువంటి మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ప్రయత్నాలను ఇప్పటివరకు అనేకం విఫలం చేశాయి.

గతంలోనూ 200 కోట్ల విలువైన హెరాయిన్ పట్టుకున్న డీఆర్ఐ గతంలోనూ గుజరాత్ తీరం మీదుగా భారతదేశంలోకి అక్రమ రవాణా అవుతున్న భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలతో పాటు విదేశీ పౌరులను పట్టుకున్నాయి. ఇంతకుముందు, కోల్కతా పోర్ట్ నుండి స్క్రాప్లంతో లోడ్ చేయబడిన కంటైనర్ నుండి 200 కోట్ల రూపాయల విలువైన 40 కిలోల హెరాయిన్ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ తో కలిసి యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ స్వాధీనం చేసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో దుబాయ్ నుంచి స్క్రాప్లంతో కూడిన కంటైనర్లో పెద్ద ఎత్తున డ్రగ్స్ రాగా విశ్వసనీయ సమాచారం అందుకున్న యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ బృందం డిఆర్ఐతో సంయుక్తంగా దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున స్మగ్లింగ్ అవుతున్న డ్రగ్స్ ను పట్టుకున్నారు.

గేర్ బాక్సులలో హెరాయిన్ .. గుజరాత్ డిజిపి ఆశీష్ భాటియా ప్రకారం, దుబాయ్ బే కు చెందిన ఒక ఎస్ఎన్కె జనరల్ ట్రేడింగ్ ఎల్ఎల్సి ద్వారా సరుకు పంపబడింది గుర్తించారు రికార్డుల ప్రకారం గేర్ బాక్స్లలో దాచిన డ్రగ్ పొట్లాలను స్వాధీనం చేస్తున్నారు. ఏటీఎస్, డీఆర్ఐ అధికారులు కంటైనర్ను తెరిచి చూడగా 36 గేర్ బాక్సులు అందులో డజను బాక్సులపై తెల్లటి ఇంక్తో గుర్తులు ఉన్నాయి. ఆ గుర్తు పెట్టెలను తెరిచి చూడగా దెబ్బెు రెండు హెరాయిన్ ప్యాకెట్లు కనిపించాయి.

గతంలో గుజరాత్ లోని ముంద్రా పోర్టులో భారీ హెరాయిన్ స్వాధీనం ఇండియన్ కోస్ట్ గార్డ్.

(మిగతా 2లో)

విశాఖ సమాచారమ్‌లో ఘనంగా హిందీ దివస్

విశాఖపట్టం, (విశాఖ సమాచారమ్): 1996లో ప్రారంభమైన విశాఖ సమాచారమ్ హిందీ పత్రిక పాఠకులు, అభిమానుల నడుమ జాతీయ హిందీ దినోత్సవం (రాజభాషా దివస్) అవక్షికరంగా జరిగింది. ఆంధ్రవిశ్వవిద్యాలయ హిందీ విభాగ పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ ఇక్బాల్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమానికి విశాఖ సమాచారమ్ తెలుగు, హిందీ పత్రికల సంపాదకులు సూరంపూడి వీరభద్రరావు అధ్యక్షత వహించారు. విశాఖ సమాచారమ్ హిందీ పత్రిక సంచాలకులు రాఘవేంద్ర మిశ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠకుల తరపున పూర్వ నౌకాదళ అధికారి చతుర్వేది ప్రసంగిస్తూ పత్రికల పాఠకులకు కావల్సిన, అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నంత కాలం నిరాఘాటంగా కొనసాగుతాయని అన్నారు. నేటి పాత్రికేయులలో నైపుణ్యం కొరవడి వారు ఏమి రాస్తున్నారో, ఎందుకు రాస్తున్నారో అర్థం కాని పరిస్థితుల్లో పాఠకులకు తలనొప్పి వస్తోందని అన్నారు. పాఠకులను దృష్టిలో ఉంచుకొని వారి అభిరుచి మేరకు సమాచారం అందించాలని, కానీ నేటి పత్రికా రంగం ఇందుకు భిన్నంగా నడుస్తోందని అన్నారు. ఎవరు ఎటువంటి అవాకులు, చెవాకులు మాట్లాడినా వాటిని యథాతథంగా పత్రికలలో ప్రచురించడం, టీవీలలో చూపించడం జుగుప్స కల్గిస్తోందని అన్నారు. పత్రికా యాజమాన్యాలు ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే క్రమంగా మీడియా ఒక తీవ్రవాద లేదా అసమర్థ రంగంగా మిగిలిపోతుందని, పాఠక, ప్రేక్షక ఆదరణ కోల్పోతుందని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన వీరభద్రరావు తన ప్రారంభోపన్యాసంలో విశాఖ సమాచారమ్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గురించి వివరించారు. తగిన సిబ్బంది లభిస్తే వచ్చే సంవత్సరం నుండి మాసపత్రికను దినపత్రిక స్థాయికి అభివృద్ధి చేస్తామని అన్నారు.

ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఇక్బాల్ మాట్లాడుతూ విశాఖ నగరంలో హిందీ భాషను ఆదరించడంలో ప్రభుత్వ అధికారులు నిరాసక్తంగా ఉన్నారని, ఎటువంటి ప్రోత్సాహము కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హిందీ మాతృభాషగా కలిగిన వేలాది మంది విశాఖలో వివిధ వృత్తులలోనూ, ఉద్యోగాలలోనూ పనిచేస్తున్నారని వీరందరికీ విశాఖ సమాచారమ్ అనేక సంవత్సరాలుగా విశేషమైన సేవలు అందిస్తోందని, స్థానిక భాషను శబ్దావళి ద్వారా తెలియజేస్తూ వారికి తెలుగునే అవగాహనను పెంపొందిస్తోందని అన్నారు. విశాఖ సమాచారమ్ హిందీ పత్రికను ఆర్థికంగా ఆదుకోవల్సిన అవసరం పాఠకులపైన, ప్రకటన కర్తలపైన ఉందని అన్నారు. తెలుగు వ్యాపారస్థులు, అధికారులు హిందీ పత్రికను దూరంగా ఉంచడం వల్ల విశాఖ సమాచారమ్ ఆర్థికంగా పుంజుకోలేకపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపసంపాదకులు కె.వి.శర్మ, ప్రకటనల విభాగం మాజీ అధికారి బి.వి.ఎస్.దేవ్ తదితరులు తమతమ అనుభవాలను తెలియజేశారు. రాఘవేంద్ర మిశ్రా సభను అద్యంతం సమర్థవంతంగా నిర్వహించి సభికుల ప్రశంసలు పొందారు.

బ్యాంక్ రుణం ఎగవేసినందుకు కొత్తపల్లి గీతకు 5 ఏళ్ల జైలు

బ్యాంకు రుణం ఎగవేత కేసులో వైసీపీ మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు సీబీఐ కోర్టు జైలు శిక్ష విధించింది. అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత దంపతులతో పాటుగా సహకరించిన బ్యాంకు అధికారులకు కోర్టు అయిదేళ్ల జైలు శిక్ష విధించింది. గ్రూప్ 1 అధికారిగా పని చేసిన కొత్తపల్లి గీత భర్తతో కలిసి విశ్వేశ్వర ఇన్ఫ్రా.లిమిటెడ్ సంస్థ నిర్వహించారు. ఆ సంస్థ పేరుతో పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ 42 కోట్లకు పైగా రుణం తీసుకున్నారు. తీసుకున్న రుణం తిరిగి చెల్లించకపోవటంతో బ్యాంకు అధికారులు కేసు నమోదు చేసారు.

విచారించిన సీబీఐ అధికారులు తప్పుడు పత్రాలు..సమాచారంతో రుణం తీసుకున్నట్లుగా గుర్తించారు. ఇందుకు సహకరించిన బ్యాంకు అధికారుల పైన కేసు నమోదు చేసారు. 2015 జూలైలోనే దీనికి సంబంధించి కేసు నమోదైంది. దీని పైన ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సీబీఐ..ఉద్దేశ పూర్వకంగానే రుణం కట్టకుండా బ్యాంకును మోసం చేసారని అభియోగాలు నమోదు చేసింది.

దీని పైన విచారించిన సీబీఐ కోర్టు కొత్తపల్లి గీత దంపతులకు అయిదేళ్ల జైలు శిక్ష విధించింది. గీత దంపతులకు శిక్ష జరిమానా విధింపుతో పాటు బ్యాంకు అధికారులు జయప్రకాశ్, అరవిందాక్షన్‌కు కూడా సీబీఐ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. విశ్వేశ్వర సంస్థకు రూ.2 లక్షల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

కొత్తపల్లి గీతతో పాటుగా భర్త రామకోటేశ్వరరావులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. దంపతులిద్దరూ బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ప్రస్తుతం చంచల్ గూడ

(మిగతా 2లో)

ఐఓసిఎల్‌తో ఏయూ అవగాహన ఒప్పందం

విశాఖపట్టం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్చున్ 500 కంపెనీలలో ఒకటైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. దేశరాజధాని న్యూ ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఐఓసిఎల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఎస్.వి రామకుమార్‌లు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ డిఐజపి-ఐఐఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్ కపూర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విద్య, పరిశోధన రంగాలలో ప్రొత్సాహం అందించే విధంగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. సిఎస్ఐఆర్, యూజీసీ-జెఆర్ఎఫ్-నెట్, గేట్‌లో అర్హత సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందించే అవకాశాన్ని కల్పించడం పట్ల ఐఓసిఎల్ అధికారులకు ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభావంతులైన యువతను ప్రొత్సహించడంలో ముందుంటున్న ఐఓసిఎల్‌తో తమ అనుబంధం దీర్ఘకాలం కొనసాగాలని, సమాజ ఉపయుక్తంగా, పరిశ్రమల అవసరాలు తీర్చే వైవిధ్య పరిశోధన

(మిగతా 2లో)

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్

విశాఖపట్టం, (విశాఖ సమాచారమ్): ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు నిరంతరం ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, రాణి చంద్రమణి దేవి ఆసుపత్రి, ప్రభుత్వ మెంటల్ కేర్ వైద్యశాల, ఈ ఎస్ టి ఆసుపత్రి, మరియు ప్రాంతీయ కంటి వైద్యశాలలను తనిఖీ చేసి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలలో పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ ఈ ఎస్ టి ఆసుపత్రి మరియు మానసిక ప్రభుత్వ వైద్యశాలల్లో వివిధ వార్డులను పరిశీలించారు. వార్డులలో వైద్యం పొందుతున్న రోగులతో పాటు వారి బంధువులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు.

రాణి చంద్రమణి దేవి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కొరకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక సమర్పించాలని సూపరింటెండెంట్ కు ఆదేశించారు. ఈ ఎస్ టి ఆసుపత్రికి సంబంధించి అవసర మైన ల్యాబ్ పరికారాలు, సిసి కెమెరాలు ఏర్పాటు, పార్టబుల్ ఎక్స్-రే మెషిన్, ఆంబులెన్స్ కు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక సమర్పించాలని సూపరింటెండెంట్ కు ఆదేశించారు. అదేవిధంగా ప్రాంతీయ కంటి వైద్యశాల ఆవరణ కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచుటకు మరియు జనరేటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాల్సిందిగా సూపరింటెండెంట్ కు ఆదేశించారు. మహిళా పీజ విద్యార్థులకు అవసరమైన వసతులను ఏర్పాటు చెయ్యాలని అన్నారు.

జిల్లాలో గల రాణి చంద్రమణి దేవి ఆసుపత్రి, ప్రభుత్వ మెంటల్ కేర్ వైద్యశాల,

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

పారిశ్రామిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా రూపుదిద్దుకోవడం మంచిదే అని, ఇదే సమయంలో నగరంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి ఒక కమిటీని నియమించాలని ఆయన సుబ్బారెడ్డిని కోరారు. సీబఐ జోన్ల్ సీరత్ చాక మాట్లాడుతూ విశాఖ,విజయనగరం, శ్రీకాకుళంలో ఉన్న ఇండస్ట్రియల్ క్లస్టర్లకు భారీ వాహనాలు నిరంతరం తిరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంఎస్ఎంఈలకు విద్యుత్ బిల్లుల భారం అధికంగా ఉందని దీనిని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఐటి ఇండస్ట్రీస్ సంఘం ప్రతినిధి శివకుమార్ మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు కావలసిన ఉద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్లో శిక్షణ ఇచ్చే బాధ్యతను తమకు అప్పగించాలని కోరారు. రాంకీ ఫార్మా కు చెందిన లాల్ కృష్ణ మాట్లాడుతూ కెమికల్ పార్కులో ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన భూమిని కేటాయిస్తే పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని తెలియజేశారు. క్రెడాయ్ సౌత్ జోన్ సెక్రటరీ ధర్మేంద్ర మాట్లాడుతూ భవన నిర్మాణాలకు కావాల్సిన అనుమతులు త్వరితగతిన రావడంలేదని, అలాగే బహుళ అంతస్తుల నిర్మాణానికి ఏపియేషన్ డిస్ట్రిక్ట్ అనుమతులు ఇవ్వడం లేదని చెప్పారు. త్రావణి షిప్పింగ్ సంస్థ అధినేత సాంబశివరావు మాట్లాడుతూ ట్రక్కు, ప్రైవేట్ బస్సుల పార్కింగ్ ఏరియా లను ఏర్పాటు చేయాలని సూచించారు. దసపల్లా హోటల్ ఎండి వెంకట్ మాట్లాడుతూ పర్యాటక ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉమెన్స్ వింగ్ నుంచి లీలా మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకించి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఫార్మా రంగంలో వివిధ అనుమతుల కోసం హైదరాబాదులో ఉన్న డ్రగ్ కంట్రోల్ ఆఫీస్ కి వెళ్ళాల్సి వస్తోందని, దాన్ని వీలైనంత త్వరగా విశాఖలో ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

పీటన్సింటిపైన సుబ్బారెడ్డి సమాధానమిస్తూ విశాఖ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అందరూ కలిసి పని చేస్తే విశాఖ పరిపాలనా రాజధానిగా ఆవిర్భవించడానికి మార్గం సుగమం అవుతుందని ఆయన అన్నారు. డ్రగ్ కంట్రోల్ కార్యాలయాన్ని ఏప్స్ ఆవరణలో ఏర్పాటు చేయడానికి రెండువేల చదరపు గజాల స్థలాన్ని మంజూరు చేశామని ఆయన చెప్పారు. అలాగే సీతంరాజు సుధాకర్ ను ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా ఎంపిక చేశామని ఆయన విజయానికి సహకరించాలని పారిశ్రామికవేత్తలను సుబ్బారెడ్డి కోరారు.

ఈ సమావేశంలో ఎంపీలు యం.వి.వి సత్యనారాయణ, జి.మాధవి భరత్ కుమార్, వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, వెట్టి ఫల్గుణ, భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, జీవీఎంసీ మేయర్ హరి వెంకట కుమారి, వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమని విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

200కోట్ల విలువచేసే హెరాయిన్ సీజ్!!

డిఆర్ఐ, పంజాబ్ పోలీస్, ఎన్సీబి మరియు ఢిల్లీ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్లో ఎటిఎస్ సముద్ర మార్గం ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్ను శాసించారు. మొత్తం 2022లో, గుజరాత్, ఢిల్లీ మరియు కోల్కతాలో నిర్వహించిన వివిధ దాడులలో మొత్తం 6,800 కోట్ల రూపాయల విలువైన 1300 కేజీల హెరాయిన్ను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉంటే అక్టోబర్ 2021 లో గుజరాత్ లో ముంద్రా పోర్టులో కూడా 2988 కిలోల హెరాయిన్ ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో 21 వేల కోట్లుగా ఉండని అంచనా వేయబడింది. ఇక గుజరాత్ తీరానికి జరిగిన అతిపెద్ద డ్రగ్స్ రవాణాలో ఇది ఒకటని అధికారులు గుర్తించారు.

బ్యాంక్ రుణం ఎగవేసినందుకు కొత్తపల్లి గీతకు 5 ఏళ్ల జైలు

జైలుకు గీతను తరలించినట్లుగా చెబుతున్నారు. 2014 ఎన్నికల్లో తొలి సారిగా వైసీపీ నుంచి కొత్తపల్లి గీత అరకు ఎంపీగా గెలుపొందారు. ఆ తరువాత వైసీపీని వీడి టీడీపీకి దగ్గరయ్యారు. 2018లో జనజాగృతి పేరిట రాజకీయ పార్టీని ఏర్పాటు చేసారు. ఆ తరువాత కాలంలో బీజేపీలో చేరిన కొత్తపల్లి గీత..తన పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇక, రుణం ఎగవేత కేసులో సీబీఐ అరెస్ట్ చేయటం.. కోర్టు అయిదేళ్ల శిక్ష విధించటంతో ఇప్పుడు కొత్తపల్లి గీత వ్యవహారం రాజకీయ వర్గాల్లో చర్చకు కారణమవుతోంది.

ఐఓసీఎల్‌తో ఏయూ అవగాహన ఒప్పందం

కేంద్రంగా ఏయూను నిలుపుతామని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పరిశ్రమల అవసరాలను అవసరమైన విలువైన మానవ వనరులను తీర్చిదిద్దే బాధ్యతను ఏయూ సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్

ఈ ఎన్ టి ఆసుపత్రి, మరియు ప్రాంతీయ కంటి వైద్యశాలల అభివృద్ధికి రూ.2,25,41,000/- మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జి.జుబ్బిరాజు, డీ.యం.హెచ్ఓ. కె.విజయ లక్ష్మి, సంబంధిత ఆసుపత్రుల సూపరింటెండెంట్లు , వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబరు 17నే జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు

విజయనగరం: రక్తదాన్ని ప్రోత్సహించడంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సెప్టెంబరు 17న రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ (శ్రీమతి ఏ.సూర్యకుమారి వెల్లడించారు. జిల్లాలోని ఆసుపత్రులు, రక్తనిధి కేంద్రాలు, రక్తనిల్వ కేంద్రాలు వున్న చోట్ల ఆరోజున రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నామని, రక్తదాతలు, యువత ఇందులో పెద్ద ఎత్తున పాల్గొని రక్తం కొరత లేకుండా చూసేందుకు సహకరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఆరోజున 9 మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఇతర సంస్థల ఆధ్వర్యంలో ఈ శిబిరాలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. అక్టోబరు 1న జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంగా నిర్వహిస్తున్నారని ఆరోజు వరకు ఈ శిబిరాలు జరుగుతాయన్నారు. రక్తదానంపై వున్న అపోహలను తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేసేందుకు అవకాశం వున్న ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

వాగ్దేవి స్కూల్‌లో హిందీ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం, అక్కయ్యపాలెం, 80 అడుగుల రోడ్ లో గల వాగ్దేవి పాఠశాల ఆవరణలో ఈ రోజు హిందీ దివస్ (హిందీ భాష దినోత్సవం) పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల చిత్ర పటాలను ప్రదర్శించారు. పాఠ్య పుస్తకాల ఆధారంగా అందరికి హిందీ భాష ను నేర్పు కావడం లో మెళకువలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి 3 వ తరగతి నుంచి 10 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా వాగ్దేవి పాఠశాల డైరెక్టర్ ఎం వి వి సత్యనారాయణ మరియు వైస్ ప్రిన్సిపాల్ ఎం ఎస్ ఎల్ శైలజ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యను సముపార్జించు కోడం ప్రతి విద్యార్థి యొక్క ముఖ్య లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. హిందీ భాష మనకు రాజ భాషగా ఉంది కాబట్టి ప్రతి విద్యార్థి హిందీ బాష యొక్క ప్రాముఖ్యతను దృష్టి లో పెట్టుకుని హిందీ భాష ను నేర్పు కోవాలి కోరారు, విద్య యొక్క ఫలితాలు తెలుసుకొని విద్య సముపార్జనకు యెక్కువ సమయాన్ని కేటాయించి భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా పేరు తెచ్చుకొని, మన ఆంధ్ర రాష్ట్రానికి, మన భారత దేశానికి పేరు ప్రశ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం, తాటికూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హింది దివస్ ను ఘనంగా నిర్వహించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డొకర శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందీ జాతీయ భాష దీనికి ఒక ప్రత్యేకత ఉంది ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హింది దివస్ ను జరుపుకుంటారు . 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది అప్పటినుండి ఈ తేదీను హిందీ దివస్ జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు టి.ఎస్.వి. ప్రసాదరావు మాట్లాడుతూ శుద్ధ హిందీ భాషను రేడియోల్లో , టీవీ వార్తల్లో, వినవచ్చని తెలిపారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలావరకు సులబతరం చేయబడిందని తెలిపారు. ప్రపంచంలొని చాలా దేశాలలో హిందీ భాషను మాట్లాడతారు, ప్రపంచంలోనే ఎక్కువ మాట్లాడే భాషల్లో హిందీ భాష రెండవది కావడం మనమందరం గర్వించదగిన విషయం అన్నారు. మన జాతిపిత మహాత్మా గాంధీ గారు హింది భాషనే ఉపయోగించేవారు ఈ భాషను లాంగ్వేజ్ ఆఫ్ యూనిటీ అని పిలిచేవారు, అంత గొప్ప భాష మన హిందీ భాష అందుకే మేరా భారత్ మహాన్ , కాబట్టి హిందీ నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భాష సమస్య లేకుండా జీవించవచ్చని తెలిపారు.

పాఠశాలలో హిందీ దివస్ ను పురస్కరించుకొని హిందీలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ టి.ఎల్.ఎం. చార్ట్ తయారు చేయటం, రైమ్స్ , పాటల పోటీలు, డాన్స్ పోటీలు, ఆడేవిధంగా టోపల మధ్య పోటీ, సీట్ హ్యాండ్ రైటింగ్, పదాలు ఎక్కువగా చెప్పడం, కన్వర్షేషన్, వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు టి. ఏ. సత్యనారాయణ, అప్పలనాయుడు, శేఖర్, శ్రీనివాసరావు , కిషోర్, ప్రభావతి , విజయ్ కుమారి, సునిత , కామేశ్వరి , పి ఎస్ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో దశాబ్దాల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మా ప్రాంత ప్రజల ఎన్ని ఏళ్ల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన రాష్ట్ర సీఎం వైయస్ జగన్ కి మా ప్రాంత ప్రజలో పాటుగా తాను జీవితాంతం రుణపడి ఉంటాం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల ప్రజావినతి దశాబ్దం కాలంగా త్రాగునీటి సదుపాయం లేక ఎంతో ఇబ్బంది పడుతున్న విశయం గతంలో 2019 సార్వత్రిక ఎన్నికల ముందు ఈ ప్రాంతానికి వచ్చిన ఆ నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి దృష్టికి ఈ ప్రాంత మేధావులు తీసుకురాగా అధికారంలోకి వచ్చిన వెంటనే మన ప్రాంత ప్రధాన సమస్యపై దృష్టి పెంచిన సీఎం ఒక్కొక్కటిగా సమస్యలు అన్నిటికీ సాశ్వత పరిష్కారం చూపడం జరిగినది అని అందులో భాగంగానే బైపాస్ రహదారి పునఃనిర్మాణం, ఎస్వీకి ఎంబెడ్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల మార్పిడం, ప్రత్యేక జిల్లా ప్రకటించడం, నేడు పార్వతీపురం ప్రాంత ప్రజల మంచి నీటి యద్దతి సమస్య నివారణకు సాస్వెత పరిష్కారం చూసిస్తూ 63 కోట్ల రూపాయల నిధులతో 12 వేల ఇంటి ఇంటి కుళాయి కనెక్షన్లు కల్పిస్తూ సమగ్ర త్రాగునీటి సదుపాయం కార్యక్రమం నకు శంఖుస్థాపన చేసుకోవడం మన అదృష్టం అని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీ అలజంగి జోగారావు తెలిపారు.మధ్యాహ్నం పార్వతీపురం పురపాలక సంఘంలో సమగ్ర త్రాగునీటి సరఫరా అభివృద్ధి కార్యక్రమం శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర , ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే , పురపాలక సంఘం ప్రజా ప్రతినిధుల సమక్షంలో వారి చేతులు మీదుగా ఘనంగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించుకోడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సోదరుడు జోగారావు చెప్పినట్లు మన ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తూ సాస్వెత పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడమే కాకుండా ప్రజలకు ఇంటి వద్దకే త్రాగునీరు అందివ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద యెత్తున నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌర్యేరు, వైస్ చైర్మన్లు కే రుక్మిణీ, ఐ గున్నేస్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మూడు ఎంపీపీ లు, వైస్ ఎంపీపీ లు, జెడ్పీటీసీ సభ్యులు, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ సభ్యులు, స్టేట్ బైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, జిల్లా అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుకు రెండు జాతీయ అవార్డులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ గుజరాత్‌లోని సూరత్‌లో ఈ రోజు జరిగిన జాతీయ హింది దివస్‌వం (సెప్టెంబర్ 14) వేడుకల సందర్భంగా భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ అధికార భాషా విభాగం ద్వారా మరోసారి దేశంలోనే అత్యుత్తమ రాజభాష కీర్తి పురస్కారాన్ని అందుకుంది. హిందీని గణనీయంగా అమలు చేసినందుకు ఆర్ఐఎన్ఎల్ వరుసగా నాల్గవసారి 'ఏ' కేటగిరీ (భారతదేశంలో హిందీ మాట్లాడని రాష్ట్రాలు కాటగిరి)లో రాజభాషా కీర్తి పురస్కారం మొదటి బహుమతిని పొందింది.

ఈ సంవత్సరం అవార్డుల ప్రదానోత్సవాన్ని 22 అఖిల భారత రాజభాషా సమ్మేళనం కార్యక్రమం తో సంయుక్తంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ సీఎండీ అతుల్ భట్, గౌరవనీయులైన కేంద్ర హోం & సహకార మంత్రి అమిత్ షా మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో గుజరాత్ గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్రభాయ్ పటేల్ నుండి ఈ విశేషమైన అవార్డును అందుకున్నారు.

హిందీ ఇన్-హౌస్ మ్యాగజైన్ విభాగంలో, ఆర్ఐఎన్ఎల్ యొక్క హింది మ్యాగజైన్ 'సుగంధ్' మళ్లీ 'ఏ' రీజియన్‌లో ఉత్తమ మ్యాగజైన్‌గా ఎంపికైంది మరియు "రాజభాషా కీర్తి పురస్కారం యొక్క మొదటి బహుమతి"ని అందుకుంది . ఈ అవార్డును 'సుగంధ్' ఎడిటర్ & జనరల్ మేనేజర్ (రాజ్‌భాష) మరియు ఆర్ఐఎన్ఎల్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌ఛార్జ్ లలన్ కుమార్, అధికార భాష పార్లమెంటరీ కమిటీ గౌరవనీయ వైస్ చైర్మన్ భర్తృహరి మహతాబ్ నుండి అందుకున్నారు.

టౌన్ అఫీషియల్ లాంగ్వేజ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ, విశాఖపట్నం ఆర్ఐఎన్ఎల్ యొక్క సమన్వయంతో అదే కార్యక్రమంలో 'ఏ' విభాగంలో రెండవ బహుమతిని అందుకుంది.

ఈ షీల్డును విశాఖపట్నంలోని TOLIC (PSU) వైస్ చైర్మన్ మరియు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ, అతుల్ భట్ గౌరవనీయులైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ నిసిత్ ప్రమాణిక్ నుండి రాజ్యసభ, డిప్యూటీ. చైర్మన్ హరివంశ్, అధికార భాష పార్లమెంటరీ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ భర్తృహరి మహతాబ్ సమక్షంలో అందుకున్నారు

సభ్య కార్యదర్శి, TOLIC (PSU), విశాఖపట్నం లలన్ కుమార్ కూడా ఈ సందర్భంగా రాజ్యసభ, డిప్యూటీ. చైర్మన్ హరివంశ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

సీఎండీ అతుల్ భట్ ఆర్ఐఎన్ఎల్ యొక్క అందరు డైరెక్టర్లు ఈ ప్రత్యేక అవార్డును జాతీయ స్థాయిలో సాధించినందుకు ఆర్ఐఎన్ఎల్, విశాఖ ఉక్కు కర్మాగార యాజమాన్యం సిబ్బందిని అభినందించారు మరియు అధికారిక భాషను ప్రోత్సహించడానికి మరింత కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా విశాఖపట్నంలోని టౌన్ అధికారిక భాష అమలు కమిటీ (TOLIC) (PSU) చైర్మన్ శ్రీ అతుల్ భట్ ఈ విజయాన్ని విశాఖపట్నంలోని TOLIC (PSU) లోని అన్ని సభ్య సంస్థలకు అంకితం చేశారు.

పంచాంగం

గురువారం 15-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : బ. పంచమి ఉ. 11.04
నక్షత్రం : కృత్తిక ఉ. 09.57
వర్జ్యం : రా. 09.01 ల 10.44 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

రైతుభరోసా కేంద్రాలు భేష్

విజయనగరం: ఒక పల్లెలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, రైతులకు ఇంటిముంగిటే సేవలందిస్తుండటం పట్ల కేంద్ర బృందం సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రాల పనితీరును ప్రశంసించారు.

విజయనగరం మండలం దుప్పాడ రైతు భరోసా కేంద్రాన్ని, కేంద్ర బృందం సభ్యురాలు రాజు సరస్వత్, విజక్ ప్రకాశ్ భట్ బుధవారం సాయంత్రం సందర్శించారు. రైతు భరోసా కేంద్రంలో రైతులకు అందుతున్న సేవలను సంపూర్ణంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కియోస్క్ పనితీరుపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దానిలో పొందుపరిచిన రైతులు, భూముల వివరాలు, ఈక్రాప్ నమోదు, వాటికి విత్తనాలు, ఎరువుల కేటాయింపును పరిశీలించారు. తీసుకున్న విత్తనాలు, ఎరువులకు, రైతులు డిజిటల్ పేమెంట్ చేసే అవకాశం కూడా ఉండటంతో, దేశంలో ఇలాంటి విధానం ఎక్కడా లేదని ప్రశంసించారు. పనల్ బీమా యోజన పథకం క్రింద రైతుల పంటలకు కల్పిస్తున్న బీమాపై ఆరా తీశారు. గోదాం సదుపాయంపైనా, స్టాకు వివరాలు కియోస్క్‌లో పరిశీలించారు. గ్రామంలో పశు సంపద, పాల ఉత్పత్తి, వినియోగంపై ఆరా తీశారు. మండలంలో ఉన్న ఆర్బికెలు, వాటిలో ఎంతమంది సిబ్బంది రైతులకు సేవలు అందిస్తున్నదీ, ఆ పై స్థాయి అధికారుల పర్యవేక్షణా వ్యవస్థను తెలుసుకున్నారు. పంటల కొనుగోలు, గిట్టుబాటు ధరపై ప్రశ్నించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, పశు సంవర్ధక సహాయకులతో మాట్లాడారు. వారి విద్యార్హతలు, అనుభవం, వారు రైతులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఒక రైతు భరోసా కేంద్రం ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ సిఇఒ డాక్టర్ ఎం.ఆశోక్‌కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ, జిల్లా ఉద్యానశాఖాధికారి జమదగ్ని, జిల్లా సచివాలయాల సేవల సమన్వయకర్త ఆశోక్, బృందం సభ్యులకు అడిగిన వివరాలు తెలియజేశారు.

రోయ్‌లో పడిన మినీబస్సు..11 మంది దుర్మరణం

జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా దిగ్భ్రాంతి

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లా ఘార రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లాలోని బరేరి నల్లా వద్ద మినీబస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. దీంతో 11 మంది అక్కడికక్కడే మృతిచెందారు. మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. 36 మంది ప్రయాణికులతో కూడిన బస్సు.. పూంచ్ నుంచి గలీ మైదాన్ వెళ్తున్నది. ఈ క్రమంలో బరారి నల్లా సమీపంలో లోయలో పడిపోయిందని అధికారులు తెలిపారు. స్థానికులతో కలిసి పోలీసులు, సైనికులు సహాయక చర్యలు చేపట్టారని, గాయపడినవారిని దవాఖానకు తరలించామని వెల్లడించారు.కాగా, ప్రమాద ఘటనపై జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఆర్థికసాయం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈనెల 16న మెగా జాబ్ మేళా

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఈ నెల 16వ తేదీన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జాబ్ మేళాను గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ పిఓ ఆర్.గోపాల కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు . రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో వివిధ సంస్థలలో 770 ఉద్యోగాలను భర్తీ చేయటంజరుగుతుందన్నారు. అపోలో ఫార్మసీ, మథర్ అండ్ ఫాథర్ నర్సింగ్ సర్వీసెస్, ఎస్సీఐ కార్ట్, వరుణ్ మోటార్స్, సేటిఎం సర్వీసెస్, దక్షన్ కెమికల్స్, అరబిందో ఫార్మాస్యూటికల్స్, హెటిరో డ్రగ్స్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్స్, ఎంఎస్ఎన్ లాబొరేటరీస్, మోహన్ స్పింటెక్స్ వంటి 11 సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీ తో పాటు ఏపైనా డిగ్రీ పాసైన, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు హాజరు కావాలన్నారు దరఖాస్తు, విద్యార్హతల జెరాక్స్ కాపీలు ఆధార్, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫొటో వెంట తీసుకుని రావాలన్నారు

విశాఖ సమాచారమ్

గురువారం 15-9-2022

శూన్య విలువ ఇంతిత కాదయా

సున్న "0" పై ములుగు విశ్వ నాధ శాస్త్రి గారి అద్భుతమైన కవితా విన్యాసం, చదవండి !

0కి విలువెంత అని పంతుల్ని అడిగితే
సున్నాకి విలువేంటి? శూన్యం అంటాడు!
0 లేకుండా
పంతులూ లేడు! ఏ పండితుడూ లేడు!
అంకెల దరిజేరి అది విలువలను పెంచు!
పదముల దరిజేరి పదార్థములనే కూర్చు!
సున్న ప్రక్కన 0 చేరి సున్నం అయ్యె!
అన్న ప్రక్కన 0 చేరి అన్నం అయ్యె!
బియ్యం కూడా
పది మధ్యలో దూరి
పంది గా మారె!
నది మధ్యలో దూకి
నంది గా మారె!
ప్రతి కొంప లోనూ
అది తిష్ట వేసింది!
0 లేనట్టి సంసారమే లేదు!
కాంగి లోనూ దూరె!
దేశం లోనూ దూరె!
కమలం లోనూ దూరే !
అది రాజకీయం కూడా నడుపుచుండె!
పంచాయతీ నుండి పార్లమెంటు వరకూ అది మెంబరై ఉండ!
గుండుసున్నా అని ఎగతాళి ఆరంభము న 0! అంతము నందు 0!
జననంలో 0!
మరణంలో 0!
శూన్యంలో 0! అనంతములో 0!
ఇందూ, అందూ
అను సందేహమేల!
అండ, పిండ, బ్రహ్మాండము లలో 0!
సత్యం, శివం, సుందరం
అన్నింటిలోనూ అది అలరారుతోంది!
0 తోటే ఉంది
అందం! ఆనందం!
జీవితంలో చివరకి మిగిలేది 0 !
గోవిందా! ముకుందా! శంభో! శంకరా!
సున్నాలు గలవే అన్నీ!
కొండల !
వెంకట తిరుపతిలో ఎక్కు ప్రతి కొండ లోనూ 0!
తిరిగి దిగి వచ్చు ప్రతి గుండు లోనూ 0!
ఇంత మహిమ గల 0 -
మరి గుడి లోను లేదని, బడి లోను లేదని దిగులెందుకన్నా!
బడి లోన జేరి బండిగా మారడం దాని
కనుక గుడి గంటలో చేరి, బడి గంట లోనూ చేరి
మోత మోగిస్తోందన్నా!
ఆ మోత నాదం లోనూ 0!
కాలం తోటే అది పరుగులిడుతోంది!
ప్రతి గంట, ప్రతి దినం, ప్రతి వారం, ప్రతి పక్షం, ప్రతి మాసం, ప్రతి సంవత్సరం,
అన్నిటా ఉండి కాలచక్రంను అది తిప్పుతోంది!
వారం, వర్జ్యం అంటూ, గ్రహం - గ్రహణం అంటూ పంచాంగం అంతా సున్నాల మయమే!
దేహం తోటే అది అంటిపెట్టుకుని ఉండె!
కంటి లోనూ 0! పంటి లోనూ 0! కంఠంలో 0! కండరంలో 0! చర్మంలో 0! రక్తంలో 0! దాహంలో 0! దేహంలో 0 మోహంలో 0! రాగంలో 0! అనురాగంలో 0! సరసంలో 0! విరసంలో 0! కామంలో 0! క్రోధంలో 0!
నరనరంలో అది జీర్ణించుకుని పోయె!
రోగంలో 0 ! దానికి చేసే వైద్యంలో 0!
అంగాంగమున 0 అంటిపెట్టుకుని ఉండ
దేహం తోటే అది దహనమగుననిపించె!
తీరా చితా భస్మం చూడ అందు కూడ కనిపించె!
మన గతులనే మార్చివేసి అది గంతు లేస్తోంది.

ప్రజా సమస్యలు పరిష్కారానికై గడప గడపకు వస్తున్నాము

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాడుగుల నియోజకవర్గం దేవరపల్లి మండలం ఏ.అలమండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు బూడి ముత్యాల నాయుడు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

వైఎస్సార్ విగ్రహం ఆవిష్కరణ

ఎమ్.అలమండ లో ఏర్పాటు చేసిన దివంగత నేత రాజశేఖర్ రెడ్డి భారీ విగ్రహాన్ని పార్టీ శ్రేణులు , జన సందోహం మధ్య ఆవిష్కరించారు.

40 లక్షల రూపాయలతో నిర్మితమైన సచివాలయం ప్రారంభం

గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మితమైన సచివాలయ భవనాన్ని డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభించారు.

గడప గడపకు పంకరింపు

మంత్రి ముత్యాల నాయుడు రాకతో ఒక్కసారిగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు ఘన స్వాగతం నడుమ ప్రతి ఇంటికి అధికారులను వెంట బెట్టుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి సంబంధించిన అత్యవసర నిర్మాణ పనుల నిమిత్తం 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు.ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి సంబంధిత అధికారులను ఆదేశించారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందిచుటకు ఒక కోటి ముప్పై లక్షల రూపాయలు నిధులు మంజూరుచేసి తక్షణం పనులు జరిపించడానికి సంబంధిత అధికార్లులకు ఆదేశాలు జారీ చేశారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

21.80 లక్షల రూపాయలతో నిర్మితమైన నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన కార్మిక సంఘం శ్రామిక భవనాన్ని ప్రారంభించారు. నారు - నేడు పాఠశాలను సందర్శించి సరస్వతి దేవి , సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను ప్రతిష్ట చేసారు.

రామాలయ నిర్మాణ పనుల పర్యవేక్షణ

గ్రామంలో పునర్నిర్మాణ శ్రీరాముడి ఆలయాన్ని పనులను పర్యవేక్షించి మహిళా కూలీలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబు రావు, సర్పంచ్ మరియు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ దాడి జగన్ ఎంపీటీసీ పోతల వెంకటరావు మండల జెడ్పీటీసీ కర్ర సత్యంబాబు పరిషత్ అధ్యక్షులు శ్రీమతి కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు , గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి పోతల లక్ష్మి శంకరరావు , మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీమతి ఈర్లోకుల గంగా భవాని అప్పారావు , మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీమతి చింతల బుల్లిలక్ష్మి వెంకట రమణ , మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ కిలపర్తి భాస్కరరావు , దేవరపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బూరె బాబురావు , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పరదపుర్తి లలితానాయుడు , దేవరపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రోంగలి నారాయణమ్మ , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గూడెపు రాము మండల,గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా కురుసా ఉమామహేశ్వరరావు

నియామకం పట్ల బీజేపీ నేతలు హర్షం

పాడేరు, (విశాఖ సమాచారమ్): నిస్వార్థంగా క్రమశిక్షణతో తండ్రీ అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీలో 1996 నుండి ఏబీవీపీ విభాగంలో, భారతీయ జనతా యువ మోర్చా లో రాష్ట్ర భాద్యతలు,స్వీకరించారు 2010 నుండి బీజేపీ లో క్రియాశీలక భాద్యతలు తీసుకుని బీజేపీ అంచెలంచెలుగా ఎదిగి పార్టీ కి గిరిజన ప్రాంతాల్లో తండ్రికి తగ్గ తనయుడు గా వ్యవహరిస్తూ 3 ఏళ్ల క్రితం కురుసా బొజ్జయ్య మరణంతో ఆయన బీజేపీ గిరిజన ప్రాంతాల్లో కురుసా ఉమామహేశ్వరరావు పార్టీకి దిక్కు అయ్యారు 2014 ఎన్నికల లో బిజెపి టికెట్ ఆశించారు అప్పట్లో బీజేపీ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గా లోకుల గాంధీ కి టికెట్ రావడానికి కృషి చేసారు 2019 ఎన్నికల్లో బీజేపీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటన చేస్తే తిరస్కరించిన ఆయన ఎన్నికల్లో పోటీకి నిరాకరించారు, అనంతరం ఆయన బిజెపి అధిష్ఠానం అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు గా పనిచేశారు ..పాంగి రాజారావు ,కృష్ణారావు పార్టీ లో చేరికతో ఆయన కి అధిష్ఠానం రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు గా నియామకం తో ప్రస్తుతం ఆయన పదవిలో కొనసాగుతున్న ఆయన కి కేంద్ర ప్రభుత్వం అద్వర్యం కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు గా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది క్రమశిక్షణ తో పూర్తి స్థాయిలో ఆయన పార్టీ కి సర్వస్వం అని నమ్ముకుని పార్టీ కి పనిచేస్తున్న తనకు కేంద్రం ఉన్నతమైన స్థానం కల్పించిన బీజేపీ అధిష్ఠానం కి పాడేరు డివిజన్ నాయకులు ఆయనకు బుధవారం ఆయన నివాసంలో ఘనంగా సీనియర్ నాయకులు రవికుమార్ సెనుమాక అద్వర్యం లో ,కురుసా రాజారావు,సల్లా రామకృష్ణ, మత్స్యకొండబాబు, లకే భాస్కర్, బోసు,అనంతయ్య ,కాకర చిన్నయ్య తదితరులు ఘనంగా దుస్సాలువ కప్పి ఘనంగా అభినందించారు,కాఫీ బోర్డు సభ్యులు గా కురుసా ఉమామహేశ్వరరావు, కొత్తపాడేరు,నుండి చింతపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు జైతే ప్రభాకర్ ను వాణిజ్య విభాగం నుండి తాంగుల విశ్వనాధం తో ముగ్గురు గిరిజన ప్రాంతాల్లో కాఫీ బోర్డులో నియామకం ఇచ్చిన సామ వీర్రాజు ,రాష్ట్ర అధ్యక్షుడు కు రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి కి కేంద్ర అధిష్ఠానంకు ధన్యవాదాలు తెలిపారు.

సమాజ సేవకుడు బాబుకు సత్కారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, సంఘ సేవకులు దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు) ను పట్టణంలోని ప్రముఖ సంస్థ సోదర సంక్షేమ సమితి మంగళవారం రాత్రి ఘనంగా సత్కరించింది. వెంకట సత్యనారాయణ జన్మ దినోత్సవం పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపకులు కొణతాల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, పట్టణంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామ్మూర్తి పాల్గొని బాబును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జానకిరామరాజు మాట్లాడుతూ బాబు అనాథ వృద్ధులకు, దివ్యాంగులకు, తన వంతు ఇతోధికంగ ఆర్థిక సాయం అందిస్తున్నారు. మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరాడంబరతకు మారుపేరు బాబు అని మాజీ ఎమ్మెల్సీ జగదీష్ ,డాక్టర్ రామ్మూర్తి కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి అనకాపల్లి మండల పార్టీ కార్యదర్శి, థీశెట్టి జగన్ ఎస్ ఎస్ ఎస్ సంస్థ కార్యదర్శి కాండ్రేగుల సీతారాం బాబ్జి, విశ్రాంత ఫారెస్ట్ ఆఫీసర్ కే టి వి సత్యనారాయణ, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాండ్రేగుల అప్పారావు సినీ జర్నలిస్ట్ పి చందు, కేవిఎ నాయుడు, సైపా మాస్టారు, బుద్ధ శ్రీను, ఎల్లపు గోవింద, ఎల్లపు సత్యనారాయణ , దిబ్బుపిథి యూత్, సోదర సంక్షేమ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలలో వేగవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు కోరారు. ఓటరు వెరిఫికేషన్ పై ప్రతిఒక్కరు దృష్టి సారించాలని కోరారు. గ్రామాలలో వైసాప నాయకులు చేస్తున్న అవినీతిని పార్టీ శ్రేణులు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక గవరపాలెంలోని పార్టీ కార్యాలయం లో ఆయన నాయకులతో కలిసి సమావేశం అయ్యారు. గ్రామ, మండల, క్లస్టర్,యూనిట్, బూత్, సెక్షన్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ నెలాఖరుకు మిగిలిన గ్రామాలలో కూడా బాదుడే-బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.సభ్యత్వ నమోదు పలన కలిగే ప్రయోజనాలు పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని కోరారు.పాల్ మేనేజ్మెంట్ లో భాగంగా ప్రతి ఒక్క ఓటరును కలవాలని సూచించారు.త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదుపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు కల్పిస్తామని అన్నారు.2024ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వినర్ మళ్ల సురేంద్ర, మాజీ సర్పంచ్ కర్రి బాబీ, అర్బన్ జిల్లా కార్యదర్శి పాలారపు త్రినాథ్, టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు పిల్ల రాజు, జిల్లా బీసీ సెల్ నాయకులు దాడి జగన్,80వ తెలుగు యువత అధ్యక్షుడు కాండ్రేగుల రాజు, ఎండకుర్తి అప్పలరాజు, నీలగిరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని దర్శించుకున్న కార్పొరేటర్ లక్ష్మీ సాజన్య

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గవరపాలెం పీలా వెంకట్ రెడ్డి నాయుడు గారి పీఠిల్ శ్రీ వెండి వినాయక యూత్ 24 సంవత్సరాలు వార్షికోత్సవం సందర్భంగా స్థానిక 81 వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీ సాజన్య రాంబాబు దంపతులు వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు.అళ్ల ప్రసాద్ కాండ్రేగుల త్రినివాసరావు కమిటీ సభ్యులు వీధి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన ఐటీడీఏ పీఓ

అరకులోయ, (విశాఖ సమాచారమ్):ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అర్. గోపాల కృష్ణ స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. కళాశాలకు సి సి రోడ్ మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. మైదాన ప్రాంతం నుండి డిగ్రీ కళా శాలకు లెక్చరర్ లను నియమించిన ఉన్నత విద్యాశాఖ అధికారులకు సూచించారు. అనంతరం కొత్తవలస హెచ్ ఎన్ టి ని, పద్మాపురం గార్డెన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పటిష్టమైన వాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు.

రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): అగనంపూడి పెదమడక లో వున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో QATD విభాగం ఉక్కు ఉద్యోగి స్వాతి సిహెచ్. గణపతిరావు దంపతులు ఆర్థిక సహాయంతో ఒక కుటుంబానికి మరియు సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో మరో కుటుంబానికి, మొత్తంగా రెండు నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులు పంపిణి జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ట్రీ గంధోలి సర్పంగరావు, శ్రీ సత్య సాయి భజన మండలి ప్రతినిధులు వీందుల పైడినాయుడు, ఏ శ్రీనివాస్, వీందుల రామారావు వీందుల వరపాలు మరియు ట్రస్ట్ ప్రధాన నలహాదారు పట్ట రామ అప్పారావు, ప్రధాన కార్యదర్శి శీరంశెట్టి గోవిందరావు, ట్రస్ట్ ప్రతినిధులు కడిమి హనుమంతు రావు, మరా మస్తాన్ రెడ్డి, పొన్నగంటి కొండల రావు, మడగల నరసింగరావు, గంధోలి శంభుడు, గంధోలి వరలక్ష్మి పాల్గొన్నారు.

అన్న సమారాధనను ప్రారంభించిన సీఐ మోహన్ రావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినాయక ఉత్సవాలలో భాగంగా స్థానిక అనకాపల్లి విజయరామరాజుపేటలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడింది .ఈ కార్యక్రమానికి అనకాపల్లి పట్టణ సీఐ డి మోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . వినాయకునికి పూజలు సమర్పించి నిర్వహకులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని సీఐ మోహన్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మోహన్ రావు మాట్లాడుతూ యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం అభినందనీయం అనికొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పలకా రవి విజయరామరాజుపేట గ్రామ కమిటీ పెద్దలు మరియు లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ తింటే ప్రయోజనాలెన్నో

డ్రాగన్ ఫ్రూట్ ఈ మధ్య బాగా ఫేమస్ అయ్యింది. డ్రాగన్ ఫ్రూట్ టేస్ట్, దీనిలోని పోషక విలువల కారణంగా చాలా మంది ఈ పండు తినడానికి ఇష్టపడుతున్నారు. చూడటానికి పింక్ కలర్ ఎట్రాక్టివ్‌గా ఉంటుంది. దీనిలోపల గుజ్జు.. తెల్ల రంగులో ఉంటుంది. దీని టేస్ట్ కొంచెం తాటి ముంజులలా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌తో ఐస్ క్రీంలు, కేకులు, జెల్లీలు, సలాడ్స్ తయారు చేస్తారు. డ్రాగన్ ఫ్రూట్‌ను పిటాయా, స్ట్రాబెర్రీ పియర్ అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్ పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పాలి. ఇందులో మీ శరీరానికి శక్తినిచ్చే ఫైబర్, ప్రొటీన్లు అధికంగా ఉన్నాయి. మెగ్నీషియం, కాల్షియం, జరన్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ మెండుగా ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీంతో పాటు బి1, బి2, బి3 విటమిన్లూ ఉంటాయి. తరచూ మన డైట్‌లో డ్రాగన్ ఫ్రూట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు.

డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వీటితో పాటు ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ మెండుగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతాయి. ఈ పండు ఇన్సులిన్ రెస్పాన్స్‌ను పెంచుతుంది. దయాబెటిస్ లేని వారు, డ్రాగన్ ఫ్రూట్ తింటే.. షుగర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

గుండెకు మేలు చేస్తుంది.. మనం తరచుగా డ్రాగన్ ఫ్రూట్ తింటే.. గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. డ్రాగన్ ఫ్రూట్ గుండెను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్ విత్తనాలలో ఒమేగా -3, ఒమేగా -9 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. హెచ్‌డీఎల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

క్యాన్సర్ పేషెంట్స్‌కు మంచిది.. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటిట్యూమర్, యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి మహిళలను రొమ్ము క్యాన్సర్ నుంచి రక్షిస్తాయి. క్యాన్సర్ పేషెంట్స్ డ్రాగన్ ఫ్రూట్ తింటే, వారికి కొంత ఉపశమనం కలిగిస్తుంది.

కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటాయి.. డ్రాగన్ ఫ్రూట్ తీంటే.. కొలెస్ట్రాల్ ట్రైగ్లిజరైడ్, చెడు కొలెస్ట్రాల్, లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ తగ్గుతాయి. ఇవి మన శరీరంలో ఎక్కువగా ఉండే గుండె సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ దీని గింజల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి.

ఆర్థరైటిస్ ఉన్నవారు తింటే మంచిది.. ఆర్థరైటిస్ నొప్పి.. ఇన్ఫ్లమేషన్, ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది.

ఇమ్యూనిటీ పెరుగుతుంది.. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే విటమిన్ సి, కెరోటినాయిడ్లు మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల తెల్ల రక్తకణాలు దెబ్బతినకుండా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్ తింటే.. ఇన్ఫెక్షన్లు రావు.

మెదడుకు మంచిది..

ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీని కారణంగా అల్జీమర్స్, పార్కిన్సన్స్, మూర్ఛ వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ వ్యాధులు మెదడు పనితీరు సరిగ్గా లేకపోతే వస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తింటే మెదడు పనితీరు మెరుగుపడుతుంది.

హైబీపీ ఉంటే.. ఎముకలకు గండమే..!

హైపర్‌టెన్షన్ ఎన్నో అనర్థాలకు మూల కారణం. దీన్ని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మరణాలకు హై బీపీ కారణమవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ దాదాపు ముప్పై వేల మంది దానివల్ల ప్రాణాలు కోల్పోతున్నారని అంచనా. వయసుతో సంబంధం లేకుండా.. హైపర్‌టెన్షన్‌తో ఇబ్బంది పడుతున్నారు. నిశ్చల జీవన శైలి, చెడు ఆహార అలవాట్లు, ఊబకాయం, నిద్రలేమి, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, గర్భ నిరోధక మాత్రలు, సైయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడడం వల్ల హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఉంది. చాలా సందర్భాలలో, హైపర్‌టెన్షన్ పేషెంట్స్ ఈ సమస్యను లైట్‌గా తీసుకుని సరైన చికిత్స తీసుకోరు. హైబీపీని కంట్రోల్‌లో ఉంచుకోకపోతే హార్ట్ ఎటాక్, పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్, కిడ్నీ వ్యాధి, గర్భధారణ సమయంలో సమస్యలు, కంటి చూపు కోల్పోవడం, స్ట్రోక్, వాస్కులర్ డిమెన్షియా వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. హైపర్‌టెన్షన్ కారణంగా ఎముకల హెల్త్ కూడా పాడయ్యే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. హైబీపీ ఎముకలకు సంబంధించిన తీవ్రమైన వ్యాధులకు కారణం అవుతుందని ఈ పరిశోధనలో తేలింది.

పరిశోధనలో ఏమి తేలింది..?

హైబీపీ వల్ల ఆస్టియోపొరోసిస్, ఎముకల ఏజింగ్ ప్రాసెస్ వేగవంతం అవుతుందని ఈ అధ్యయనం వెల్లడించింది. ఎముకలపై చేసిన పరిశోధనలో ఈ విషయం స్పష్టమైంది.

బీపీ పేషెంట్స్ జాగ్రత్తగా ఉండాలి..

హైబీపీ పేషెంట్స్ ఆస్టియోపొరోసిస్ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని పరిశోధకులు అభిప్రాయ పడుతున్నారు.

అధిక రక్తపోటు ఉన్నవారు ఆస్టియోపొరోసిస్ కోసం పరీక్షించాల్సిన అవసరం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. హైపర్‌టెన్షన్ పార్శ్వయల్ ఇన్ఫ్లమేటరీ వ్యాధి అని రిజల్ట్ చూపించాయి. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్ పెంచుతుంది.

బీపీ పెరగకుండా ఈ జాగ్రత్తలు తీసుకోండి..

ఉప్పు తక్కువగా తీసుకోండి. ప్రతిరోజూ 5 గ్రాముల కంటే ఉప్పు మించకూడదు.

పండ్లు, తాజా కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. ఎక్కువగా అరటి, జామ, నేరేడు పండ్లు తీసుకోవాలి. పొటాషియం అధికంగా లభించే బొప్పాయి, మామిడి, కమల, కాకర, స్ట్రాబెర్రీ, మునగకాడ లాంటి ఆహారాలను మీ డైట్‌లో ఎక్కువగా చేర్చుకోండి.

మాంసాహారం ఎక్కువగా తీనవద్దు.

ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.

స్మోకింగ్, ఆల్కహాల్ అలవాటు ఉంటే మానేయడం మంచిది.

మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.

ప్రశాంతంగా నిద్రపోండి. మనం ఆరోగ్యంగా ఉండటానికి 8 గంటల ప్రశాంతమైన నిద్ర అవసరం.

ఒత్తిడికి తగ్గించుకోండి.

ఉప్పు కొంచెం ఎక్కువగా వాడుతున్నారా?

వంటకి ఉప్పు లేకపోతే రుచిగా ఉండదు. ఉప్పు లేకుండా భోజనం తినలేము. ఎందుకంటే ఉప్పుకి ఉన్న ప్రాముఖ్యత అలాంటిది. నాలుకకు రుచిని జోడించి, ఆహారాన్ని శరీరంలోకి పీల్చుకునే శక్తి ఉప్పుకు ఉంది.

అవును, మితిమీరిన ఉప్పు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. మీరు ఎక్కువగా ఉప్పు తీసుకుంటే, మీ శరీరం ఉబ్బరంగా మారడం మీరు గమనించి ఉండవచ్చు. అప్పుడు శరీరం డీహైడ్రేషన్‌గా అనిపిస్తుంది. ఉప్పు ఎక్కువగా తీసుకువస్తే తరచుగా దాహం వేస్తుంది.

అందుకే రాత్రి 7 గంటల తర్వాత ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినకూడదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ ఉప్పులోని సోడియం ఎక్కువగా జీర్ణక్రియపై సమస్యలను కలిగిస్తుంది. అంతే కాకుండా ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె సమస్యలు వస్తాయి. కాబట్టి తక్కువ ఉప్పు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? అతిగా తీసుకోవడం వల్ల వచ్చే సమస్య ఏమిటి?

ఉప్పు ఎక్కువగా తీసుకుంటే ఏమవుతుంది? ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉప్పు మీ జీవితానికి ప్రాణాంతకమైన వ్యాధి మరియు తక్కువ జీవితకాలం ప్రమాదాన్ని కలిగిస్తుంది.

మీరు ఉబ్బిన కళ్ళు, చేతులు మరియు కాళ్ళు ఉబ్బినట్లు చేస్తుంది కిడ్నీలు ఎల్లప్పుడూ నీరు మరియు సోడియం మధ్య సమతుల్యతను కొరుకుంటాయి మరియు ఎక్కువ ఉప్పు వినియోగం కారణంగా అది అస్తవ్యస్తంగా మారినప్పుడు, స్థాయిలను సమతుల్యం చేయడానికి మరియు సాధారణీకరించడానికి ద్రవాలను నిలుపుకోవడం ద్వారా మూత్రపిండాలు అధిక నష్టాన్ని కలిగిస్తాయి. ఇదిఉబ్బరం కలిగిస్తుంది.

దాహాన్ని ప్రేరేపిస్తుంది ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల దాహం ఎక్కువవుతుంది, మీరు అణచివేయలేరు. ఏదైనా అధిక ఉప్పు భోజనం రక్తప్రవాహంలో సోడియం పెరుగుదలకు కారణమవుతుంది మరియు తద్వారా శరీరం దాహాన్ని ఒక రక్షిత యంత్రాంగంగా ఉపయోగిస్తుంది కాబట్టి మీరు సోడియం గాఢతను తగ్గించడానికి హైడ్రేట్ చేయడానికి నడపబడతారు.

ఎగ్జిమాను ప్రేరేపిస్తుంది విపరీతమైన దద్దుర్లు, వాపులు మరియు అలెర్జీలకు కారణమయ్యే రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే తామర వంటి చర్మ సమస్యపై అధిక ఉప్పు వినియోగం కూడా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.

కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది అధిక ఉప్పు కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది, ఇది ప్రపంచవ్యాప్తంగా మూడవ అత్యంత ప్రాణాంతకమైనది. రక్తంలో సోడియం ఎక్కువగా ఉండడమే ఇందుకు కారణమని చెబుతున్నారు.

కిడ్నీలో రాళ్ల ఏర్పాడే ప్రమాదాన్ని పెంచుతుంది మితిమీరిన ఉప్పు కూడా కిడ్నీలో రాళ్ల ఏర్పడటానికి మిమ్మల్ని మరింత ఆకర్షిస్తుంది. సోడియం మూత్రంలో కాల్షియం పరిమాణాన్ని పెంచుతుంది, ఇది ఆక్సలేట్ స్ఫటికాలుగా ఏర్పడుతుంది.

ఒకరు రోజులో ఎన్ని సార్లు టీ తాగాలి?

చాలా మందికి టీ తాగడం అలవాటు. టీ తాగడం ద్వారానే రోజును ప్రారంభించేవారు లెక్కలేనంత మంది ఉంటారు. కానీ, ఉదయాన్నే 1 కప్పు టీ తాగడం వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలామంది ఒక కప్పుతో కాదు.. రోజులో చాలాసార్లు టీ తాగేవారు ఉన్నారనేది సత్యం. ఇలా రోజుకు చాలా కప్పుల టీ తీసుకోవడం వల్ల తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయంటున్నారు. ఒక రోజులో టీ ఎన్నిసార్లు తాగాలి అనే ప్రశ్న చాలా మందికి ఉంటుంది.

నిపుణులు ఏమి చెప్తున్నారంటే.. ప్రముఖ డైటీషియన్ కామినీ కుమారి మాట్లాడుతూ.. రోజుకు 3 నుండి 4 కప్పుల టీని తీసుకుంటే అది మీ ఆరోగ్యంపై ప్రాణాంతక ప్రభావాన్ని చూపుతుంది. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ మెడికల్ సెంటర్ ప్రచురించిన నివేదిక ప్రకారం.. రోజుకు 4 కప్పుల టీ తాగడం వల్ల శరీరానికి అనేక సమస్యలు వస్తాయి. టీలో ఉండే కెఫిన్ నిద్రలేమి, తలతిరగడం, గుండెల్లో మంట, నెర్వస్‌నెస్ వంటి అనేక సమస్యలను కలిగిస్తుంది. ఈ కారణంగా టీ ని ఎక్కువగా తాగొద్దు.

ఒక రోజులో ఎన్ని కప్పుల టీ తాగాలి..

రోజులో 1 నుంచి 2 కప్పుల టీ తాగొచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే.. గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలు ఉంటే రోజుకు 2 నుండి 3 కప్పుల హెర్బల్ టీని త్రాగొచ్చు. చక్కెర, తేయాకు తో చేసిన టీ ని మాత్రం నివారించాలి. ఇది మిమ్మల్ని మరింత అనారోగ్యానికి గురి చేస్తుంది.

ఎక్కువ టీ తాగడం వల్ల కలిగే నష్టాలివే..

1. శరీరంలో డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. 2. టీ ఎక్కువగా తాగడం వల్ల ఎముకలు బలహీనపడతాయి. 3. టీలో ఉండే మూలకం శరీరంలో ఐరన్ లోపాన్ని మరింత పెంచుతుంది.

పాలను వీరు అస్సలు తాగొద్దు

పాలు మన రోజువారీ ఆహారంలో అంతర్భాగం. పాలు తాగే అలవాటు శతాబ్దాలుగా ఉంది. భారతదేశంలోని చాలా ప్రాంతాలలో ప్రజలు ఎక్కువగా గేదె, ఆవు పాలను వినియోగిస్తారు. రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో ఒంటె పాలను వినియోగిస్తారు. ఇంకొన్నిచోట్ల మేక పాలు కూడా తాగుతారు. పాలు మనిషికి అవసరమైన పోషకాలన్నింటినీ అందిస్తుంది. పాలు తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, పాలలోని ఆరోగ్య రహస్యాల గురించి పంచుకున్నారు. పాల విషయంలో అనేక ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. 41 సంవత్సరాలుగా ప్రజలకు ఆయుర్వేద చికిత్స అందిస్తున్న ఆయన చెప్పిన విశేషాలు.

పాలలో రకాలు.. సైన్స్ పరంగానే కాకుండా ఆయుర్వేదం పరంగానూ పాలను సంపూర్ణ ఆహారంగా పరిగణిస్తారు. అందే శరీరానికి అవసరమైన అన్ని రకాల పోషకాలను పాలు కలిగి ఉన్నాయి. అయితే, ఇది మీరు తాగే జంతువుపైనా ఆధార పడి ఉంటుందని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. ఆవు, గేదె, మేక, ఒంటె మొదలైన జంతువులను బట్టి వాటి పాల లక్షణాలు ఖిన్నంగా ఉంటాయి. ఇవాళ మనం దేశవాళీ ఆవు పాల గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

పాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు..

1. పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో విటమిన్ లోపం వల్ల వచ్చే వ్యాధులు తగ్గుతాయి.

2. పాలు తీసుకోవడం వల్ల శరీరంలో క్యాల్షియం అవసరమైనంతలో చేరి ఎముకలకు సంబంధించిన వ్యాధులు దరిచేరవు.

3. పాల ద్వారా కూడా శరీరానికి ఐరన్ అందుతుంది. ఈ కారణంగా రక్త సంబంధిత వ్యాధులు కూడా రాకుండా ఉంటుంది.

4. ఎగ్జిమా, సోరియాసిస్, ఇతర ఇన్ఫెక్షన్లు వంటి చర్మ సంబంధిత వ్యాధుల నుంచి రక్షిస్తుంది. రోజూ పాలు తాగేవారికి ఇలాంటి జబ్బులు రావు.

5. వృద్ధాప్యం శరీరాన్ని దామినేట్ చేయదు. రెగ్యులర్‌గా పాలు తాగే వారి శరీరానికి కావల్సిన ప్రోటీన్లు అందుతాయి. చర్మ కణాలకు పాల ద్వారా తగినంత తేమ అందుతుంది. కావున ముడతల సమస్య ఉండదు.

6. శరీరం ఫిట్‌గా, స్లిమ్‌గా ఉంటుంది. దేశీ ఆవు పాలు శరీరంలో అనవసరమైన కొవ్వును చేరనివ్వవు. అలాగే ఈ పాలలో పెద్దగా కొవ్వు ఉండదు. ఈ కారణంగా ఆవు పాలను క్రమం తప్పకుండా తీసుకునేవారు ఫిట్‌గా, అందంగా ఉంటారు.

7. పాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎటువంటి ఇన్ఫెక్షన్‌ను అయినా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలిగిస్తుంది.

ఏ వయస్సు వరకు పాలు తాగాలి?

ప్రతి వ్యక్తి పుట్టినప్పటి నుండి జీవితాంతం పాలు తాగొచ్చు. దేశీ ఆవు పాలు బాల్యంలో శరీర ఎదుగుదలకు, మానసిక అభివృద్ధికి సహాయపడుతుంది. అలాగే వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తి సంబంధిత వ్యాధులను నివారిస్తుంది. పురాతన కాలంలో ప్రజలు వంద సంవత్సరాలకు పైగా జీవించడానికి ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. ప్రస్తుతం ఉన్న వృద్ధుల్లో గ్రామీణ ప్రాంతాల వారికి ఇప్పటికీ అల్జీమర్స్ వంటి జ్ఞాపకశక్తి సంబంధిత వ్యాధులు లేవు.

పాలు తాగితే ఎవరికి ఇబ్బందులు?

ఎవరైనా దీర్ఘకాలిక వికారాలు, ఉదర సంబంధిత సమస్యలు ఎదుర్కొంటుంటే వారు పాలు తాగకపోవడం శ్రేయస్కరం. ఇలాంటి సమస్యలతో బాధపడేవారు పాలు తాగితే.. కడుపులో గ్యాస్ సమస్య మరింత పెరుగుతుంది. జీర్ణవ్యవస్థలో రెనిన్ ఎంజైమ్ తగినంత పరిమాణంలో ఉండి, ఎలాంటి సమస్య లేనివారు పాలు తాగొచ్చు. రెనిన్ ఎంజైమ్ జీర్ణశయంలోకి వెళ్లిన పాలను విచ్ఛిన్నం చేయడానికి పని చేస్తుంది. అలాగే లాక్టిక్ ఎంజైమ్ దానిని జీర్ణం చేయడానికి పని చేస్తుంది. ఈ రెండు ఎంజైమ్‌లు శరీరంలో సరిగ్గా ఉత్పత్తి అయినప్పుడు ఎటువంటి సమస్య ఉండదు. ఏదైనా ఒక ఎంజైమ్ లోపం ఉంటే పాలు తాగడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి.

పాలు తాగని పిల్లలకు ఏమి ఇవ్వాలి?

పాలకు ప్రత్యామ్నాయం లేదు. కానీ కొంతమంది చిన్నపిల్లలు దాని రుచిని ఇష్టపడరు. అలాగని చిన్న పిల్లలకు పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించలేని పరిస్థితి ఉంటుంది. ఇలాంటి పరిస్థితిలో తల్లిదండ్రులు పాలతో కలిసి తేని ఇవ్వొచ్చు. ఆయుర్వేదంలో పాలు, తేనె మాత్రమే సంపూర్ణ ఆహారంగా పరిగణిస్తారు. అందుకే.. పాలు తాగని వారికి తేనెను తినిపించడం ఉత్తమంగా చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

పాలు ఎప్పుడు తాగాలి..?

ఆహారం తీసుకున్న రెండు గంటల తర్వాత పాలు తాగొచ్చు. అలాకాకుండా పాలు తాగిన తరువాత ఆహారం తినాలనుకుంటే మాత్రం.. ఒక గంట గ్యాప్ తప్పనిసరిగా ఇవ్వాలి. దీనివలన పాలు జీర్ణం అవుతాయి. శరీరానికి అవసరమైన పోషకాలను సరఫరా చేస్తాయి. అలాగే ఆహారం కూడా జీర్ణం అవుతుంది. ఇలా ఈ రెండింటి ప్రయోజనాలను పొందవచ్చు.

ఈ వ్యాధులు ఉంటే పాలు తాగొద్దు..

కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నవుడు పాలు తాగకూడదు.

శరీరంలో వాపు సమస్య ఉన్నవారు కూడా పాలు తాగకూడదు.

పీరియడ్స్ సమయంలో పాలు తాగకూడదు.

ప్రసవం అయిన వెంటనే పాలు తాగకూడదు.

వికారాలు, లూజ్ మోషన్ సమస్య ఉంటే పాలు తాగొద్దు.

ఎవరు పాలు తాగొద్దు..

సమస్యలు లేనివారు ఎవరైనా పాలు తాగొచ్చు. ప్రతి వయస్సుల వారు పాలు తాగొచ్చు. శారీరక, మానసిక శ్రమ చేసే వారందరికీ పాలు చాలా అవసరం. ఎందుకంటే ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు.. మెదడును ప్రశాంతంగా, సంతోషంగా ఉంచటానికి సహాయపడుతుంది. శారీరక, మానసిక బలహీనతలను తొలగించడంలో పాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కాబట్టి ఆరోగ్యవంతమైన జీవితానికి పాల వినియోగం చాలా ముఖ్యం.

డయాబెటిస్ సమస్యను ఉసిరి ఎలా నియంత్రిస్తుంది, ఎలా తీసుకోవాలి

ఆయుర్వేదం ప్రకారం ఉసిరి ఓ దివ్యౌషధం. శరీరంలో అన్ని రుగ్మతలకు ఇదే పరిష్కారం. ముఖ్యంగా డయాబెటిస్ రోగులకు ఓ వరం లాంటిది. మధుమేహ నియంత్రణలో ఉసిరి ఎలా పనిచేస్తుంది.

ప్రకృతిలో విరివిగా లభించే ఉసిరిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఉసిరి ప్రయోజనాలు అన్నీ ఇన్ని కావు. తల వెంట్రుకల్నించి ఇమ్యూనిటీ వరకూ ఉసిరి తినడం వల్ల అద్భుత ప్రయోజనాలు కలుగుతాయి. అటు డయాబెటిస్ రోగులకు కూడా ఉసిరి వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది. డయాబటిస్ రోగుల్లో హఠాత్తుగా కన్పించే స్పైక్‌ను ఉసిరి నియంత్రిస్తుంది. దాంతోపాటు డయాబెటిస్ రోగుల్లో మెటబోలిజంను మెరుగుపరుస్తుంది. ఇతర అనారోగ్య సమస్యల్ని దూరం చేస్తుంది. అందుకే ఆయుర్వేద వైద్యశాస్త్రంలో ఉసిరిని ఓ దివ్యౌషధంగా భావిస్తారు.

ఉసిరి తాలింపు : ఉసిరి తాలింపుగా చేసుకుంటే ఇష్టంగా తినవచ్చు. ముందుగా 7-8 ఉసిరికాయల్ని తీసుకుని ఉడికించాలి. చల్లారిన తరువాత గింజలు వేరు చేయాలి. ఇప్పుడు 4-5 వెల్లుల్లి రెమ్మలు, 1-2 పచ్చిమిర్చిలు తీసుకుని పాన్‌పై వేడి చేసి..దించి పెట్టుకోవాలి. ఉడికించిన ఉసిరి ముక్కల్లో దించిన వెల్లుల్లి, పచ్చిమిర్చి కలిపి బాగా మిక్స్ చేయాలి. ఇందులో ఒక స్పూన్ గానుగ నూనె కలపాలి. చివరిగా కొద్దిగా ఉప్పు, కొత్తిమీర వేసి తినాలి.

మధుమేహం అనేది చాలా ప్రమాదకరమైంది. ఎప్పటికప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలి. ఉసిరిని మామూలుగా తినేకంటే ఇలా ఉసిరి తాలింపులా తీసుకుంటే..కళ్లపై డయాబెటిస్ ప్రభావం తగ్గుతుంది. ఇతర అనారోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తుంది. ఉసిరి తాలింపులో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల డయాబెటిస్ రోగుల్లో కన్పించే కడుపు సంబంధిత సమస్యలు దూరమౌతాయి. క్రమం తప్పకుండా ఉసిరి తాలింపు తీసుకోవడం వల్ల బాడీ మెటబోలిజం మెరుగుపడుతుంది.

ఆర్థిక సాంకేతిక తోడ్పాటును ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సూక్ష్మ ఆహార శుద్ది పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక, సాంకేతిక తోడ్పాటును జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కోరారు.

కలెక్టరేట్ కోర్టు హాలులో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ది పరిశ్రమ క్రమబద్ధీకరణ (Pradhana Mantri Formalization of Micro Food Processing Enterprise) పథకం ద్వారా జిల్లాలో అసంఘటిత రంగంలో ఉన్న సూక్ష్మ ఆహార శుద్ది పరిశ్రమలను సంఘటిత పరచి ప్రోత్సహించేందుకు చేపట్టవలసిన కార్యచరణలను కమిటీ చర్చించింది. తొలుత సొసైటీ ఎగ్జిక్యూటీ డైరెక్టర్, జిల్లా ఉద్యాన అధికారి వి.వి.రమణ, ఈ పథకం గురించి వివరిస్తూ, 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీస విద్యార్హత 8వ తరగతి వరకు చదివిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఈ పథకం ద్వారా 90 శాతం రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రుణంలో 35 శాతం మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుందని, లబ్ధిదారులు కేవలం 10 శాతం మొత్తాన్ని పెట్టుబడిగా సమకూర్చుకోవలసి ఉంటుందన్నారు. క్రొత్తగా పెట్టే పరిశ్రమలతో పాటు, పాత యూనిట్ల ఆధునీకరణ, అప్ గ్రేడింగ్ నిమిత్తం పరికరాల కొనుగోలుకు కూడా ఈ రాయితీ అందిస్తారన్నారు. ఒక యూనిట్ కు గరిష్టంగా 10 లక్షలు వరకూ రాయితీ పొందే అవకాశం ఉందన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ సమీక్షిస్తూ, జిల్లాలో ఈ పథకం క్రింది ఈ యేడాది 120 సూక్ష్మ ఆహార శుద్ది పరిశ్రమల యూనిట్లు ఏర్పాటు లక్ష్యంగా చేపట్టామని, ఇప్పటి వరకూ 41 యూనిట్లను గుర్తించడం జరిగిందన్నారు. మరింత మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు జిల్లా వ్యాప్తంగా డిఆర్డిఏ, మెప్మా సంస్థల ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాలకు, బ్యాంకర్లకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఔత్సాహికులకు ఆహార పరిశ్రమల నిర్వహణ, నిబంధనలపై అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో సాంప్రదాయికమైన, ప్రాచుర్యం కలిగిన అప్పడాలు, పచ్చళ్లు, కారం, జామ్లు, సాస్ లు తదితర ఉత్పత్తుల వ్యాపారాలను ప్రోత్సహించవచ్చునని అధికారులకు సూచించారు. జిల్లాలో సూక్ష్మ ఆహార శుద్ది పరిశ్రమల విస్తరణకు ఉద్యాన, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, పరిశ్రమల శాఖలు, నాబార్డ, బ్యాంకుల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో ఎల్.డి.ఎం. నిహెచ్.ఎన్.వి.ప్రసాద్, నాబార్డ డిడిఎం వైసాముఎయుడు, ఆత్మ, డిఆర్డిఏ, మెప్మా అధికారులు, సొసైటీ సభ్యులు, పండూరు సర్పంచ్, ఎఫ్.పి.ఓ ప్రతినిధులు, ఉద్యాన అధికారులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

మూడు రాజధానులకు జయప్రకాష్ నారాయణ మద్దతు

అమరావతి: రాష్ట్రంలో మరోసారి రాజధాని వేడి రగిలింది. అమరావతి ప్రాంత రైతుల పాదయాత్రపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్యుద్ధం సాగుతోంది. పలువురు మంత్రులు, మాజీ మంత్రులు దీనిపై స్పందించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బినామీ ఆస్తులను కాపాడుకోవడానికే తాజాయత్ర పడుతున్నారంటూ ధ్వజమెత్తారు. అభివృద్ధి మొత్తాన్ని అమరావతికే పరిమితం చేయాలనే ఉద్దేశంతోనే వెనక ఉండి రైతుల పాదయాత్రను నడిపిస్తున్నారంటూ విమర్శించారు.

ఈ పరిణామాలపై లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ మాట్లాడారు. రాజధాని ఏరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం మంచిది కాదని వ్యాఖ్యానించారు. రియల్ ఎస్టేట్ అనే ఓ మేనియాను సృష్టించారని, వేలంవెర్రిగా రేట్లను పెంచి అదే అభివృద్ధి అంటే సరిపోదని అన్నారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధిని రాష్ట్రాభివృద్ధిగా చూపిస్తే- వాపును చూసి బలుపుగా భావించినట్లవుతుందని ఎద్దేవా చేశారు. అభివృద్ధి అంతా ఒక్క రాజధాని చుట్టే ఉండాలనుకోవడం దీర్ఘకాలిక ప్రయోజనాలను దెబ్బ తీస్తుందని అన్నారు.

అభివృద్ధి పేరుతో భూములు రేట్లు.. అభివృద్ధి పేరుతో భూమి రేట్లను పెంచే ప్రయత్నం ఇదివరకు అమరావతిలో జరిగిందని గుర్తు చేశారు. భూమిని కొనడానికే అయిదు నుంచి 10 కోట్ల రూపాయలు అప్పు చేయ్యాల్సిన పరిస్థితి వస్తే.. చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పాలనుకునే పారిశ్రామికవేత్తలు ఇక వాటిని ఎలా నడిపిస్తారని జయప్రకాష్ నారాయణ ప్రశ్నించారు. రాజధాని చుట్టే అన్నీ ఉండాలి.. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులన్నీ ఒకే చోట కుమడబెట్టాలనుకునే ఆలోచన ఏ మాత్రం మంచిది కాదని స్పష్టం చేశారు.

వికేంద్రీకరణే బెస్ట్.. అలాంటప్పుడు వికేంద్రీకరణే సరైన నిర్ణయమని అన్నారు. అధికార యంత్రాంగాన్ని, కోట్ల రూపాయల పెట్టుబడులను రాజధాని పేరుతో ఒకే చోట చేర్చడం రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బ తీస్తుందని స్పష్టం చేశారు. ఇది చాలా ప్రమాదకరమైన విధానమని చెప్పారు. అధికార వికేంద్రీకరణ, ఆర్థిక వికేంద్రీకరణ జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధికి పోటుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీనికి మూడు రాజధానుల ప్రతిపాదనలు సరైన నిర్ణయంగా భావిస్తున్నానని చెప్పారు.

తీరం ఎక్కడ ఉంటే అక్కడే అభివృద్ధి సాధ్యమని, పారిశ్రామికీకరణ అలాంటి చోటే శరవేగంగా అభివృద్ధి చెందుతుందని జయప్రకాష్ నారాయణ అన్నారు. గతంలో అలాంటి పొరపాటు చేయడం వల్లే విభజన తరువాత ఏపీ తీవ్రంగా నష్టపోయిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి చోటు చేసుకుందని, ఫలితంగా మిగిలిన రాష్ట్రాలు వెనుకపడ్డాయని అన్నారు. మళ్లీ అలాంటి పొరపాటే అమరావతి విషయంలో జరగాలనుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు.

గాయపడిన వైఏపీ కౌన్సిలర్ సభ్యుడు పరామర్శించిన ఎమ్మెల్యే

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం 29వ వార్డుకు చెందిన వైసిపి కౌన్సిలర్ సభ్యులు యడ్ల శ్రీనాథ ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా వెంటనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు జిల్లా ఆసుపత్రిలో చేర్పించి అత్యవసర వైద్యం అందేలా వైద్య అధికారులకు చెప్పడంతో పాటుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కౌన్సిలర్ శ్రీనాథ నుబుధవారం ఎమ్మెల్యే ఆసుపత్రికి స్వయానా వెళ్లి పరామర్శించడంతో పాటు ఆసుపత్రి వైద్యాధికారులతో మాటలాడి పరిస్థితిని తెలుసుకొనగా ప్రమాదం మరీ అంత తీవ్రమైనది కాదని అయినప్పటికీ నెల రోజుల పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవలసిన అవసరం ఉంది అని ఎమ్మెల్యేకి వైద్యులు తెలియచేసారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కౌన్సిలర్ కి ధైర్యం చెప్పు ఏమీ కాదని వైద్యులు చెప్పినట్లు గాయాలు పూర్తిగా నయం అయ్యేంత వరకు పూర్తి స్థాయి విశ్రాంతి తీసుకోవాలి అని సూచిస్తూ తనకి తామంతా అండగా ఉంటామని ఏమీ కాదని చెప్పు ఆత్మస్థైర్యం కల్పించడం జరిగినది. ఈ పరామర్శలో ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, సీనియర్ నాయకులు బాచి, వైసిపి కౌన్సిలర్ సభ్యులు, నాయకులు, పట్టణ ఇతర నాయకులు, వైద్య అధికారులు వాగ్దేవి , ఎన్ జి ఓ అధ్యక్షులు కిషోర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న పెట్రోల్,డీజల్ ధరలు తగ్గించాలనిడిమాండ్ చేస్తూ బుధవారం పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లె వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన రవాణా రంగం సంక్షోభంలో కూరుకు పోయిందని, ఆటో కార్మికులను ఆదుకునేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజల్ ధరలపై నియంత్రణ లేకపోవడం వలన రవాణా రంగంపై పెను భారం పడుతుందని, పెట్రోల్ డీజల్ ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఆటో స్టాండ్ లో కూడా అనేక సమస్యలు ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమస్యలపై సెప్టెంబర్ 20వ తారీఖున పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మధు బాబు, గణేష్, వెంకటరమణ, లింగమూర్తి ,కృష్ణ,భాస్కర్ రావు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మహర్దశ

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 1.53 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఘనంగా శంఖుస్థాపన చేసినట్లు అన్నారు.ఎమ్మెల్యే చొరవతో కళాశాల అభివృద్ధి 2.53 కోట్ల రూపాయల నిధులు మంజూరు, ఫలితంగా రూపు రేఖలు మారనున్న కళాశాల తరగతి గదులు, పెరగనున్న మౌలిక సదుపాయాలుప్రారంభం చేసారు.పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల నూతన నూతనంగా నిర్మించబడిన తరగతి గదుల భవన సముదాయాన్ని ఈరోజు పార్వతీపురం నియోజకవర్గం శాసనసభ్యులు అలజంగి జోగారావు చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించారు. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులతో పార్వతీపురం ఐటీడీఏ విభాగం నుంచి కోటి రూపాయల వ్యయంతో అధునాతనంగా నిర్మించబడిన ఈ భవనాన్ని వాడుకలోకి తేవడం ద్వారా 1100 మంది విద్యార్థులతో నడుస్తూ ఉన్న ఈ కళాశాలకు మరింత వసతి సౌకర్యము కల్పించినట్లు జరిగింది.అదేవిధంగా ఎమ్మెల్యే చొరవతో మనబడి నాడు-నేడు రెండవ విడత పనుల్లో భాగంగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 1.53 కోట్ల రూపాయల నిధులతో నిర్మించ బడుతున్న అధునాతన మౌలిక వసతుల కల్పన పనులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా శంకుస్థాపన జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగం పైన ప్రభుత్వము చూపిస్తున్న శ్రద్ధకు ఇది ఒక గొప్ప నిదర్శనంగా భావించవచ్చు అని, గతంలో తాను ఈ కళాశాలను సందర్శించినప్పుడు తన దృష్టికి సమస్యలు రావడం జరిగినది అని వెంటనే అభివృద్ధికి అవసరం అయిన నిధులు ప్రభుత్వంచే మంజూరు చేసిన ఫలితంగా ఈరోజు ఈ ప్రగతి సాధ్యం అవుతుంది అని తెలియజేస్తూ మన పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ఈ కళాశాల అభివృద్ధికి మరిన్ని నిధులను ప్రభుత్వం నుంచి తీసుకువచ్చే దిశగా కృషి చేస్తాను అని తెలియజేశారు. ఇంతవరకు మన ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి 2.53 కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నట్లుగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, సీనియర్ నాయకులు బాచి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేశంలో యాక్టివ్‌గా లేని 253 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో యాక్టివ్‌గా లేని 253 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేసింది. వాటిలో తెలుగు రాష్ట్రాల నుంచి 25 పార్టీలు రద్దు.. అందులో కేపీ పాల్ ప్రజాశాంతి పార్టీ కూడా ఉంది. ఎలక్షన్ కమిషన్ దగ్గర కుప్పలు తెప్పలుగా పార్టీలు రిజిస్టర్ అయ్యాయి. అందులో చాలా పార్టీలు ఇప్పుడు యాక్టివ్‌గా లేవు. ఎన్నికల్లో పోటీ చేయడంలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం పార్టీల ప్రక్షాళన మొదలుపెట్టింది. క్రియాశీలకంగా లేని పార్టీలపై వేటు వేస్తోంది. దేశవ్యాప్తంగా క్రియాశీలకంగా లేని 253 రాజకీయ పార్టీల గుర్తింపు, వాటి గుర్తులను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది.ఇక మనుగడలోలేని మరో 86 పార్టీలను ఎన్నికల సంఘం జాబితా నుంచి తొలగించింది. తెలంగాణ నుంచి రిజిస్టర్ అయిన 20 పార్టీలు ప్రస్తుతం క్రియాశీలకంగా లేవని చెప్పిన ఈసీ.. ఆయా పార్టీల గుర్తింపును రద్దు చేసింది. అందులో కేపీ పాల్‌కు చెందిన ప్రజాశాంతి పార్టీ కూడా ఉంది. ఈ క్రమంలోనే యాక్టివ్‌గాలేని పార్టీలకు కామన్ సింబల్ నిలిపివేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది.ధీర్ఘ, బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 253 యాక్టివ్‌గా లేని రాజకీయ పార్టీలు ఉన్నట్లు గుర్తించారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లు రాసిన లేఖలకు స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2014-19 ఎన్నికల్లో పోటీచేయని రాజకీయపార్టీలను నయితం యాక్టివ్‌గా లేని పార్టీలుగా గుర్తించారు. కామన్ సింబల్ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత కూడా ఈ పార్టీలో ఎన్నికల్లో పోటీ చేయలేదు. కొందరు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు పొందేందుకే రాజకీయ పార్టీలను రిజిస్టర్ చేస్తున్నారు. కానీ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఈసీ ఆరోపించింది.ఏదైనా రాజకీయ సంస్థగా నమోదు చేసుకున్న సంస్థకు పొస్టల్ అడ్రస్ తప్పనిసరి. అందులో మార్పులు ఉంటే తప్పనిసరిగా ఈసీకి తెలియజేయాలి. అయితే చాలా రాజకీయ పార్టీలు ఈ విధానాలను పాటించడంలేదని ఈసీ గుర్తించింది. అందుకే ఆయా పార్టీలను రద్దు చేసినట్లుగా ఈసీ ప్రకటించింది.

హిందీ భాష నేర్చుకోవడం తప్పనిసరి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): హిందీ భాషను నేర్చుకోవడం తప్పనిసరి నేటి ఆధునిక కాలంలో పలు కారణాల రీత్యా హిందీని నేర్చుకోవడం తప్పనిసరి అని సిఆర్ ప్రభుత్వ కళాశాల హిందీ విభాగ అధిపతి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వి. హరి రామ ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందీ భాష దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భాషగా హిందీని 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ ఆమోదించిందని, ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా సెప్టెంబర్ 14న దేశవ్యాప్తంగా హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ రైల్వే, టెలికాం, పోస్ట్ ఆఫీస్ తదితర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీ అధికార భాషగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ ఉద్యోగాలు, వ్యాపార అభివృద్ధికి హిందీ అవసరమైనందున దాని ప్రాముఖ్యతను గుర్తించి అందరూ హిందీ భాషను నేర్చుకోవాలని అన్నారు . అనంతరం అడబాల రత్న ప్రసాద్ అధ్యర్యంలో హరి రామ్ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, రేలంగి బాపిరాజు ,రాజా తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రాజధాని అనే ఎయిమ్స్ ఇచ్చాం- కేంద్రమంత్రి

ఏపీలో అమరావతి రాజధాని పర్సెన్ మూడు రాజధానుల వ్యవహారం కాకరేపుతోంది. అమరావతికి మద్దతుగా రైతులు పాదయాత్ర చేపట్టగా.. మూడు రాజధానులకు మద్దతుగా ప్రభుత్వం రేపు ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నారాయణ స్వామి కీలక వ్యాఖ్యలు చేశారు.

ఇప్పటికే అమరావతికి మద్దతుగా బీజేపీ నేతలు పారు మొదలుపెట్టారు. కేంద్రం కూడా మూడు రాజధానులకు సహకారం అందించడం లేదు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పర్యటిస్తున్న కేంద్రమంత్రులు అమరావతికి మద్దతుగా వ్యాఖ్యలు మొదలుపెట్టేశారు. ఇదే క్రమంలో ఇవాళ కేంద్రమంత్రి నారాయణస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిని రాజధానిగా అందరూ గుర్తించారని ఆయన తెలిపారు. ఎన్ని రాజధానులు పెట్టుకున్నా అమరావతిని అభివృద్ధి చేయమని జగన్ సర్కార్ కు సూచించారు.

రాజధాని అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వ సహకారం అవసరమని కేంద్రమంత్రి నారాయణ స్వామి అన్నారు. అమరావతి రాజధాని కాబట్టే ఎయిమ్స్ కేటాయించామని ఆయన గుర్తుచేసారు. వివాదాస్పద నిర్ణయంతో అభివృద్ధి ఆగకూడదని నారాయణ స్వామి సూచించారు. తద్వారా మూడు రాజధానుల నిర్ణయం వివాదాస్పదమనే భావన వచ్చేలా కేంద్రమంత్రి వ్యాఖ్యలు ఉన్నట్లు తెలుస్తోంది. అనలే కేంద్రంలో బీజేపీకి వైసీపి నుంచి ఎంత సహకారం లభిస్తున్నా బీజేపీ మాత్రం టీడీపీవైపు మొగ్గుచూపుతున్న నేపథ్యంలో కేంద్రమంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

నిర్వాశితుల సమస్యల పై పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): గరుగుబిల్లి మండలం నంది వానివలస గ్రామానికి చెందిన తోటపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితులకు తక్షణమే పునరావాసం కల్పించాలని సిపిఎం నాయకులు బి వి రమణ డిమాండ్ చేశారు. బుధవారం పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వాశితుల తో ధర్నా నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసిత గ్రామంగా నందివాని వలస గ్రామాన్ని నిర్వాశిత గ్రామంగా గుర్తించడం జరిగిందని ఆ నాటి నుండి నేటి వరకు పునరావాసం పై నిర్వాసితులు అనేక సార్లు వినతి పత్రాలు ఇస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం తాత్సారం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.. నందివానివలస గ్రామానికి చెందిన దళితుల ఇల్లు పూర్తిగా కూలిపోయే దశకు చేరుకున్నాయని, నివాసానికి పనికి రాకుండా ఉన్నాయని ఎద్దుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని ఈ పరిస్థితిలో వెంటనే పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు...తోటపల్లి గ్రామ సమీపంలో పునరావాసానికి అనువైన ప్రభుత్వ భూమి వున్నదని ఆ భూమి సేకరించి%శాతం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఒక వారం రోజుల్లో నందివానివలస దళితులకు పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని లేని యెడల అందోళన ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు నిర్వాసితుల పోరాటానికి సిఐటీయూ జిల్లా అధ్యక్షులు గొర్లె వెంకటరమణ మద్దత్తు తెలిపారు ఈ కార్యక్రమం లో నిర్వాశిత నాయకులు నాగభూషన్, రాము, అప్పలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక పదిహేనవ వార్డ్ నందు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ప్రస్తుత విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ వాటిని అరికట్టేందుకు ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించి స్థానిక కామన్న గారి పాకాలు, కొత్త కొంపలు, మోహన్ నగర్ ప్రజలకు డెంగ్యూ, జ్వరం, కాళ్ళ నొప్పులు వంటి వాటికి చెకప్ చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోస్థానిక కౌన్సిలర్ రాయుడు శ్రీను, ఆశ వర్కర్స్, ఎ ఎన్ ఎమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర అధికార భాషా సంఘం పర్యటన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర అధికార భాష సంఘం గురు వారం జిల్లాలో పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన అధికార భాషా సంఘం 15వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లాకు చేరుకుంటుందని బుధ వారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలుగు భాష అమలు, తనిఖీపై అన్ని శాఖలతో సమీక్షిస్తుందని చెప్పారు. మధ్యాహ్నం పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. అధికార భాష అమలుకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

నేడు ఇంజనీర్స్‌డే వేడుకలు

విజయనగరం: భారత రత్న మోక్షగుండం విశ్వేరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా ఇంజనీర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో, ఇంజినీర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు, పంచాయితీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జిఎస్ఆర్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం 9 గంటలకు, స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్దనున్న విశ్వేరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని, జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు టెక్నికల్ సెమినార్, తర్వాత సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే సభలో, మోక్షగుండం విశ్వేరయ్య జాతికి చేసిన సేవలను కొనియాడుతూ, నివాళి అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వివిధ ఇంజినీరింగ్ శాఖల చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డీఇలు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొంటారని ఎస్ఇ తెలిపారు.

రైతు కూలి మహా సభలు విజయవంతం చేయాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సెప్టెంబర్ 27 ,28 తేదీలలో పార్వతీపురంలో రైతు కూలి సంఘం ఆంధ్ర ప్రదేశ్ పార్వతీపురం మన్యం జిల్లా మహాసభ ను విజయవంతం చేయండి. జిల్లాలో గత 32 సంవత్సరాల నుండి రైతు కూలీ ఆదివాసీల సమస్యల పైన నిరంతరం ఉద్యమిస్తూ ముందుకు సాగుతున్నది. పార్వతీపురం మన్యం జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జంఝావతి రిజర్వాయర్ పూర్తి చేయాలని ,రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ,ఆదివాసీ ప్రాంతాలలో అడవి, భూమి, నీరు , ఖనిజ సంపదలు బడా కార్పొరేట్లకు దోచిపెట్టె విధానాలకు వ్యతిరేకంగా పోరాడల సిన అవసరం నేడు మన ముందున్నది. పార్వతీపురం మన్యం జిల్లాగా ప్రభుత్వం ప్రకటించినంత మాత్రాన అభివృద్ధి లేదు. గిరిజన ప్రాంతాల లోని మౌలిక సమస్యల పైన, 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలను ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నది. ఈ సమస్యలపై భవిష్యత్తు ఆందోళన కార్యక్రమా లను నిర్వించడానికి కార్యక్రమాలను సమీక్షించుకొని ముం దుకు పోవడానికి రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) పార్వతీ పురం మన్యం జిల్లా మహాసభను సెప్టెంబర్ 27 28 తేదీలలో పార్వతీపురంలో జరుపుతున్నాం. ఈ సభలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు సహకరించి విజయవంతం చేయాలని కోరుతున్నాం .ఈ ప్రెస్ మీట్ లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈయక మ్యాలు ,దంతు లూరి వర్మ ,జిల్లా సహాయ కార్యదర్శులు పి శ్రీను నాయుడు, మోనంగి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వెనుకబడిన ప్రాంతంగా ఉందని ఆయన అన్నారు. విశాఖ కార్యనిర్వాహక రాజధానిగా ఉండటం అవసరమని ఉత్తరాంధ్ర ప్రజలు గమనించాలని ఆయన పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలనేది ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. పార్వతీపురంలో రూ.63.63 కోట్ల ఏజన్సీ నిధులతో మంజూరు చేసిన సమగ్ర తాగు నీటి పథకం నిర్మాణపనుల శంఖు స్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమగ్ర తాగు నీటి పథకంను తోటపల్లి రిజర్వాయరు నీటి వనతిని ఉపయోగించుకుని 12 వేల కుటుంబాలకు కొళాయి కనెక్షన్లు మంజూరు చేయడం జరుగుతుంది. 2047 సంవత్సరం నాటికి పట్టణ జనాభా నీటి అవసరాలకు సరిపోయే విధంగా ప్రాజెక్టులను రూపకల్పన చేశారు. రోజుకు కుటుంబానికి 135 లీటర్లు చొప్పున సరఫరా చేయుటకు, 63.88 కిలో మీటర్ల మేర పైపు లైన్ వేయుటకు ప్రతిపాదించారు. ప్రస్తుత పట్టణంలో 7,477 కొలాయిలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. ప్రభుత్వం మహిళల పక్షపాతి అని చెప్పారు. తాగు నీటి సమస్య కారణంగా గ్రామీణ మహిళలు ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటారని చెప్పారు. ఈ సమస్యను పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో పరిష్కారానికి రూ.63.63 కోట్లుతో మంజూరు జరిగిందని ఆయన చెప్పారు. ఇంత మొత్తంతో తాగు నీటి ప్రాజెక్టులు గతంలో ఎప్పుడూ మంజూరు కాలేదని ఆయన తెలిపారు. జిల్లాలో పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపాలిటీలకు రూ.189 కోట్లు తాగు నీటికి మంజూరు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళకు నీటి సమస్య ఉండరాదని ఆయన చెప్పారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అందించడం జరుగుతుందని ఈ అంశం గడప గడపకు మన ప్రభుత్వంలో అందరూ చెపుతున్నారని ఆయన వివరించారు. పట్టణ ప్రాంతంలో 85 శాతం, గ్రామీణ ప్రాంతాలలో 95 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాజన్న దొర అన్నారు. సంక్షేమ పథకాలలో భాగంగా రాష్ట్రంలో 20 కోట్ల మంది లబ్ధిదారులకు రూ.2.70 లక్షల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి పైసాను పేదలకు, సంక్షేమానికి ఖర్చు చేస్తోందని, అమలులో అవినీతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చుట జరుగుతోందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ ను ఇటుకా ఇటుకా పేర్చాం రాత్రికి రాత్రి విడిచి పెట్టామని అన్నారు. అన్ని ప్రజలు సమానంగా అభివృద్ధి కావాలని ముఖ్య మంత్రి ఉద్దేశ్యమని ఆయన చెప్పారు. పార్వతీపురంలో వైద్య కళాశాల మంజూరు జరిగిందని, కురుపాంలో జెఎన్టియు కళాశాల ఏర్పాటు జరిగిందని ఆయన

పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లానన్యశ్యామలం కావాలని సాగు నీటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచడం జరుగుతోందని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని విశాఖపట్టం ఆర్థిక రాజధాని కావాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేస్తామని ఆయన తెలిపారు. శాసన సభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ ఎస్.వి.డి డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల, మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి మంజూరు అయిందని ఆయన పేర్కొన్నారు. సమగ్ర తాగు నీటి పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం సంతోషదాయకం అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. దంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పురపాలక సంఘం చైర్ పర్సన్ బోను గారెడ్డి మాట్లాడుతూ తాగునీటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వాకాడ నాగేశ్వర రావు, పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ పి. రుక్మిణి, ఇందుకూరు గున్నేశ్వర రావు, మునిసిపల్ కమిషనర్ జె. రామ ఆప్పారావు, ప్రజా ఆరోగ్య శాఖ పర్యవేక్షణ ఇంజినీర్ , జిల్లా ఆరోగ్య శాఖ ఇంజినీర్ కె.జ.ఎన్. నరసింగ రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన దేవాలయాల నిర్మాణం

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన దేవాలయాల నిర్మాణం చేపట్టామని గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తొట జగన్నాథం అన్నారు.

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టుం శ్రీ సూర్య రాయ విద్యానంద గ్రంథాలయం సభా సదన్ లో జరిగిన కాకినాడ జిల్లా దేవాలయాల కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు., ఎస్సీ, ఎస్టీ , బీసీ ప్రాంతాల్లో నిర్మిస్తున్న దేవాలయాలు నిర్మాణం కోసం ఒక్కొక్క దేవాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా 10 లక్షలు ఆర్థిక సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు ఆలాగే అదే సామాజిక వర్గానికి చెందిన వారికి శిక్షణ ఇచ్చి పూజారులుగా నియమిస్తున్నామని ఆయన వివరించారు ఈ సమావేశంలో జిల్లా ధర్మ ప్రచారక్ పదాల రఘు జిల్లా దేవాలయాల పర్యవేక్షణ అధికారి కంబాల నారాయణ రావు, ఎక్కొంటట్ ప్రముఖు అదట్లా వరహాల బాబు, ఇంజనీరింగ్ విభాగం ప్రముఖు కొప్పన కోదేశ్వరరావు , మహిళా విభాగం ప్రముఖు కాద సత్యనారాయణ, జిల్లా మహిళా కన్వీనర్ గంధం వెంకటలక్ష్మి, సహ కన్వీనర్ వానం శెట్టి సూర్యవతి, పిఠాపురం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ కట్ట బంగారురాజు, ప్రత్తిపాడు సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ బుడంకాయల పేరాజు, శంకవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ పదాల రాంబాబు, పిఠాపురం మండల కన్వీనర్ కూరాకుల పీరబాబు, గొల్లప్రోలు మండల కన్వీనర్ దేవర అచ్చారావు, వివిధ మండలాల దేవాలయాలు కమిటీలు పాల్గొన్నాయి.

సచివాలయ సేవల్లో ఈ-గవర్నెన్స్‌కు అధిక ప్రాధాన్యత



విజయనగరం: సామాన్య ప్రజలకు సులభంగా.. వేగంగా నాణ్యమైన సేవలందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిందని, తద్వారా ప్రజలకు సుమారు 798 రకాల సేవలందిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ పనితీరును పరిశీలించేందుకు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో కమిటీ సభ్యులు రాజు సరస్వత్, విజత్ ప్రకాశ్ భట్ లు బుధవారం జిల్లాకు విచ్చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ సూర్యకుమారిని తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ పనితీరు, సామాన్య ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరించారు.

సచివాలయ వ్యవస్థ ద్వారా ఈ-గవర్నెన్స్ విధానానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. మొత్తం సేవల్లో 540 సేవలను ఏపీ సేవా పోర్టల్ ద్వారా, మరో 252 సేవలను సీఏస్ఏస్ పోర్టల్ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు ఆధార్, జగనన్న ఎస్ పోర్టల్ ద్వారా మరికొన్ని సేవలను అందిస్తున్నామని కమిటీ సభ్యులకు వివరించారు. జిల్లాలో 626 సచివాలయాల ద్వారా ఉన్నత చదువులు చదివిన నిబ్బంది సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే వారికి సహాయంగా క్షేత్ర స్థాయిలో వాలంటీర్లు తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. సాంకేతికతను ఉపయోగించి అన్ని రకాల సేవలను ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నామన్నారు. డిజిటల్ ప్రక్రియలో విద్యార్థులకు, రైతులకు, ఇతర సామాన్య ప్రజలకు అవసరమైన అన్ని రకాల ధృవ పత్రాలను జారీ చేస్తున్నామని వివరించారు. సత్వర సేవలందించేందుకు గాను వివిధ రకాల యాప్‌లను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ కమిటీ సభ్యులకు తెలిపారు.

ఎన్నో లక్ష్యాలు చేరుకున్నాం

సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి ఎన్నో లక్ష్యాలను చేరుకున్నామని కలెక్టర్ సూర్యకుమారి కమిటీ సభ్యులకు వెల్లడించారు. బాల్య వివాహాలను తగ్గించామని, రక్త హీనత సమస్యను అధిగమించామని, మద్యంలో బడిమానివేసే పిల్లల సంఖ్యను బాగా తగ్గించామని, గృహ హింసను అరికట్టామని, కరోనా సమయంలో నిర్దిష్ట కాలంలో జిల్లాలోని ప్రజలందరికీ వ్యాక్సినేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించగలిగామని వివరించారు. వీటితో పాటు వ్యవసాయ, వైద్య, విద్యా రంగ సంబంధిత సేవలను సులభంగా అందిస్తున్నామని చెప్పారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో సీపీవో బాలాజి, జడ్పీ సీఈవో అశోక్ కుమార్లతో కలిసి కమిటీ సభ్యులకు సచివాలయ వ్యవస్థ రూపకల్పన, జిల్లాలో తద్వారా అందిస్తున్న సేవల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజలకు చేరువగా ఉంటూ నాణ్యమైన సేవలందిస్తున్నామని, అసూహ్యమై ఫలితాలు చవిచూశామని కోసే చెప్పారు.

జిల్లాలో మూడు రోజుల పాటు కమిటీ పర్యటన

సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న సేవలు, నూతన వ్యవస్థ పనితీరు గురించి పరిశీలించేందుకు జిల్లాకు విచ్చేసిన కమిటీ సభ్యులు రాజు సరస్వత్, విజత్ ప్రకాశ్ భట్ లు జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయాలను సందర్శిస్తారని అక్కడ అందే సేవలపై పరిశీలన చేస్తారని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సేవలు, అమలు చేస్తున్న పథకాల గురించి ఆరా తీస్తారని చెప్పారు. వీటితో పాటు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను, రైతు భరోసా కేంద్రాలను, వెల్‌నెస్ కేంద్రాలను పరిశీలిస్తారని వివరించారు.

కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సీపీవో బాలాజి, జడ్పీ సీఈవో అశోక్ కుమార్, సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలల్లో అతిథి ఉపాధ్యాయులు గిరిజనులకే ఇవ్వాలని డిమాండ్

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఏకలవ్య పాఠశాలలో అతిథిగా ఉపాధ్యాయులు గిరిజనులు కు ఇవ్వాలని గిరిజన సంఘం నాయకులు పల్ల సురేష్, సీతారాం, వెంకటరమణ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యం జిల్లా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రస్తుతం పనిచేస్తున్న ఆ ఉపాధ్యాయులను కొనసాగించాలని, అదేవిధంగా పాడేరు, సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉన్న ఏకలవ్య గెస్టు టీచర్స్ పోస్టులు భర్తీ ప్రక్రియ తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది కనుక ఐటీడీఏ పరిధిలో ఉన్న ఏకలవ్య పాఠశాల ఉద్యోగాలను అర్హులైన గిరిజన నిరుద్యోగ అభ్యర్థులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామ అన్నారు.

ఎంపీతోనే అపూర్వ స్వాగతం పలికిన చవితిన వీధి ప్రజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని చవితిన వీధిలో శ్రీ సాయి బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలు సందర్భంగా బుధవారం నిర్వాహకులు ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, బ్రిజేష్ రెడ్డి హాజరయ్యారు. వారికి చవితిన వీధి ప్రజలు ముత్యాల వెంకటేశ్వరరావు స్వగృహం నుండి వేద పండితుల పూర్ణకుంభంతో మేళతాళాలతో పూలవర్షం కురిపించి అపూర్వమైన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీఆర్, బ్రిజేష్ రెడ్డి , ఎం వి ఆర్ తనయుడు సతీష్ ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గణ నాధునకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా

ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్నిఅతిథులు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి బాల గణపతి యూత్ సభ్యులు మరియు ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

అరకు ఎంపీ మాధవికి శుభాభినందనలు తెలిపిన కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, (విశాఖ సమాచారమ్): కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా నియమితులైన అరకు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి గొడ్డేటి మాధవి కి పాడేరు శాసన సభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి శుభాభినందనలు తెలిపారు. విశాఖపట్టంలోని వైయస్ సీపీ పార్టీ కార్యాలయంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా రీజనల్ కన్వీనర్, టిటిడీ చైర్మన్, పెద్దలు గౌరవ, శ్రీ వైవీ సుబ్బారెడ్డి పాడేరు శాసన సభ్యులు శ్రీమతి కొట్టుగుళ్ళి భాగ్యలక్ష్మి గారుల సంయుక్తంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు వెట్టి పాల్గుణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జీవీఎంసీ మేయర్ హరివెంకట కుమారి, ఆంధ్రప్రదేశ్ నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, తదితరులు పాల్గొన్నారు.

జంఝావతి రబ్బర్ డ్యామ్ కాలువలు ద్వారా పూర్తి స్థాయిలో నీరు సరఫరా

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జంఝావతి ప్రాజెక్ట్ రబ్బరు డ్యాంను ఆపరేట్ చేసి త్వరలో కాలువలకు పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేయడం జరుగుతుందని కార్యనిర్వాహక ఇంజనీరు ఎస్. జగదీశ్వర రావు తెలిపారు.

జిల్లాలో కొమరాడ, గరుగుబిల్లి, మండలాల్లోని పొలాలకు సాగునీరు అందక వరి పంటలు నెలలు వారాయనే వార్తలకు సంబందించి వివరణ ఇస్తూ జంఝావతి ప్రాజెక్ట్ యొక్క లో లెవెల్ కాలువ మరియు హై లెవెల్ కాలువల ద్వారా కొమరాడ, సీతానగరం, పార్వతీపురం మరియు గరుగుబిల్లి మండలాల పరిధిలో గల సుమారు తొమ్మిది వేల ఎకరాల ఆయకట్టుకు ప్రతి ఏటాది ఖరీఫ్ కు నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం వాతావరణంలో మార్పులు వలన కొన్ని రోజులు భారీ వర్షాలు, మరి కొన్ని రోజులు తీవ్రమైన ఎండ ప్రభావం గురి అవుతుందని, భారీ వర్షాల కారణంగా ఒరిస్సా తీర ప్రాంతాల నుండి బురద నీరు రబ్బర్ డ్యాం కు తరచుగా రావడం జరిగిందని, బురద వలన రబ్బరు డ్యాం ఎత్తడం వలన రబ్బరు డ్యాం ఆపరేటింగ్ మోటార్స్ పాడైపోయే అవకాశం ఉన్నదని మరియు లింక్ కెనాల్ లో పూడికలు పేరుకుపోతాయన్నారు. అందువలన గత రెండు వారాల క్రితం కొన్ని రోజులు రబ్బరు డ్యామ్ పూర్తిస్థాయిలో ఉపయోగించలేదని, అందువలన నీటి సరఫరా ఇబ్బంది కలిగినదని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి పూర్తిస్థాయిలో రబ్బర్ డ్యాం ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని, ఇటీవల కురిసిన వర్షాలు సెప్టెంబర్ 3వ తేదిన కాలువలో కొండవాగుల నీరు కలవడం వలన స్వామినాయుడువలన రైవ్వే గేట్ సమీపంలో 3.75 కి.మీ వద్ద కాలువకు గండి పడిందని, ప్రస్తుతం గండి పూడ్చడానికి మరమ్మత్తు పనులు జరుగుతున్నవని, గండి పూడ్చిన వెంటనే రబ్బరు డ్యాంను ఆపరేట్ చేసి కాలువలకు పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేసారు.

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345
8247526179

జీవిత బీమా సంస్థ ఏజెంట్లకు నా సహకారం ఎప్పుడూ ఉంటుంది

కాకినాడ, (విశాఖ సమాచారమ్): లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 9వ సర్వసభ్య సమావేశంలో పై విధంగా వంగా గీతా విశ్వనాథ్ హామీ ఇచ్చారు. ఈరోజు కాకినాడ సూర్య కళామందిరంలో జరిగిన లియాఫీ సర్వసభ్య సమావేశంలో విశిష్ట అతిథిగా కాకినాడ శాసన సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ పాల్గొన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ పాలసీదారుల సమస్యలైన పాలసీలపై బోనస్ పెంపు, పాలసీ ప్రీమియం జీఎస్టీ తగ్గించుట, పాలసీలపై గల ఋణము ల పై వడ్డీ తగ్గించుట వంటి సమస్యలను భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా భారత బీమా సంస్థను ప్రపంచంలోనే ఉన్నత స్థానంలో నిలబెట్టిన సంస్థ ఏజెంట్లకు సంబంధించిన సమస్యలైన గ్రూప్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ పెంపు మొదలగు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన లియాఫీ నూతన కార్యవర్గాని కి గీతా విశ్వనాథ్ శుభాభినందనలు తెలియజేశారు. లియాఫీ నూతన ప్రెసిడెంట్ గా రావుల మాధవరావు కార్యదర్శి మాలే నాగబాబు సెక్రెటరీ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు, కొప్పెరెట్టి శ్రీనివాసరావు మరియు వంగా గీతా విశ్వనాథ్ దంపతులకు, రణవీర్ శర్మకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా లియాఫీ ప్రెసిడెంట్ రణవీర్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ కె వి ఎస్ శాస్త్రి సెక్రటరీ ఎం గజపతిరావు తో పాటు రాజమండ్రి డివిజన్ లోగల శాఖలకు సంబంధించిన ఏజెంట్లు నాయకులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ఏసీ ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లు విద్యుత్ ప్రవాహకములు నుమారా 10.01 గంటలకు బహిరంగ ప్రకటన

అజ్ఞ్ కోర్ట్ నెం. 12714/13, 17215/16, 17255/56, 12787/88, 17231/32, 17247/48, 12775/76, 17225/26, 12744/43, 17211/12, 12711/12, & 12749/50, 17219/20, లోపల లయన్ ప్రకటన ప్రకటన.

ఎస్ఎస్ కోర్ట్ రైల్వే వారిచే డివిజన్ యొక్క విశాఖపట్నం కోచింగ్ యార్డు, మర్రిపాలెం, విశాఖపట్నం యార్డు మధ్య స్థిర ఫ్రీక్వెన్సీ 2100 Mhz 2 కొత్త స్థిర్ల SLS స్థిరమ సం. 1 & SLS స్థిరమ సం. 2 యొక్క సిగ్నల్ అంటూ 25.000 కొత్త్త్ర్ల 2 ఏసి ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రవేశమార్పులకు సంభందించిన ప్రణాళికలను తయారుచేయడం, లభ్యత ఎత్తు లోపుతో ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లు కొనుట కాకుండా రైలు ప్రవాహం వైర్లు కొనుట లేదా ఇతర ఏర్పాటు చేయుట మరియు ఇతర సంబంధిత పనులు చేయుటకు మరియు ఎలాంటి విరామం లేకుండానే అందుబాటులోకితెచ్చుటకుగాను, ఫై ఇ-టెండరును సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమవుతుంది.

మరిన వివరములకు మరియు ఏ టెండరు సంబంధిత ఏదైన సమాచారం కోసం టెండర్ 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరియు మరిన్ని చూడవలసినదిగా సంబంధిత ఎస్ఎస్ఈ/ఎస్ఎస్ఈ వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

డివిజనల్ ట్రెక్షన్ మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-492/N/22-23

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ఏసి ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లు విద్యుత్ ప్రవాహకములు నుమారా 10.02 గంటలకు

"రోడ్డు వాడకందారులకు హెచ్చరిక"

అజ్ఞ్ కోర్ట్ నెం. 12714/13, 17215/16, 17255/56, 12787/88, 17231/32, 17247/48, 12775/76, 17225/26, 12744/43, 17211/12, 12711/12, & 12749/50, 17219/20, లోపల లయన్ ప్రకటన ప్రకటన.

ఎస్ఎస్ కోర్ట్ రైల్వే వారిచే డివిజన్ యొక్క విశాఖపట్నం కోచింగ్ యార్డు, మర్రిపాలెం, విశాఖపట్నం యార్డు మధ్య స్థిర ఫ్రీక్వెన్సీ 2100 Mhz 2 కొత్త స్థిర్ల SLS స్థిరమ సం. 1 & SLS స్థిరమ సం. 2 యొక్క సిగ్నల్ అంటూ 25.000 కొత్త్త్ర్ల 2 ఏసి ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రవేశమార్పులకు సంభందించిన ప్రణాళికలను తయారుచేయడం, లభ్యత ఎత్తు లోపుతో ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లు కొనుట కాకుండా రైలు ప్రవాహం వైర్లు కొనుట లేదా ఇతర ఏర్పాటు చేయుట మరియు ఇతర సంబంధిత పనులు చేయుటకు మరియు ఎలాంటి విరామం లేకుండానే అందుబాటులోకితెచ్చుటకుగాను, ఫై ఇ-టెండరును సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమవుతుంది.

మరిన వివరములకు మరియు ఏ టెండరు సంబంధిత ఏదైన సమాచారం కోసం టెండర్ 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరియు మరిన్ని చూడవలసినదిగా సంబంధిత ఎస్ఎస్ఈ/ఎస్ఎస్ఈ వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

డివిజనల్ ట్రెక్షన్ మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-492/N/22-23

తాగునీటి సమస్యలకు సత్వర చర్యలు చేపట్టిండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు . మండలంలోని డి . గొందూరు , డొకులూరు బరిసింగి , డేగల వీధి గ్రామాల్లో బుధవారం పర్యటించారు . తాగునీటి పథకాలను , రహదారులను పరిశీలించారు . డి.గొందూరు గ్రామంలో బోరు వేసి మోటారు బిగించలేదని మోటారు మంజూరు చేయాలని సర్పంచ్ సీదరి రాంబాబు కలెక్టర్ దృష్టి తీసుకుని రాగా వెంటనే పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . డేగల వీధి గ్రామంలో రోడ్డు నిర్మాణపు పనులకు మట్టి వేయడం వలన ఇబ్బందులుపడుతున్నామని , డ్రైవర్ , రిటైనింగ్ వాల్ నిర్మించాలని సర్పంచ్ కోరగా సానుకూలంగా స్పందించారు . డేగల వీధి నుండి బరిసింగి వెళుతున్న మార్గ మధ్యలో రోడ్డు బురదగా ఉండటం వలన కిలో మీటరు మేరకు కాలినడకన వెళ్లి బరిసింగిలో అసంపూర్తిగా ఉన్న తాగునీటి పథకాన్ని పరిశీలించి అధ్వాన్నుగా రూ .3 లక్షలు ఇన్సామి పనులు పూర్తి చేసి బిల్లులు వచ్చాక తిరిగి చెల్లించాలని చెప్పారు . బరిసింగిలో శిథిలమైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు . మన బడి నాడు రెండవ దశలో మంజూరైనది లేనది అధికారులను అడిగితెలుసు కున్నారు . మంజూరు కాలేదని విద్యాశాఖాధికారులు వివరించారు . పాఠశాల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలన్నారు . అనంతరం డొకులూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయం సిబ్బందితో సమావేశమయ్యారు . ఎన్ని మ్యుటేషన్లు చేసారని ఏ ఆర్ ఓ ను ప్రశ్నించారు . ముటేషన్లకు నోటరీ అడగవద్దని , మ్యుటేషన్లు జాప్యం చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు . డొకులూరు గ్రామంలో తాగునీటి పథకం పూర్తి దొంగలు పట్టుకుని పోవడంలో రెండు రోజుల నుండి మంచినీరు సరఫరా కావడం లేదని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తేవడంతో పంచాయతీ నుండి ట్రాన్స్ఫో అధికారులకు మీటరు రునుము చెల్లించి మీటరు బిగించాలన్నారు . అదేవిధంగా పసుపుల ఆసుపత్రిలో ఉన్న మోటారు ద్వారా ఎగువ వీధికి నీటిని సరఫరా చేయాలని సూచించారు . డొకులూరు గ్రామంలో గ్రామ సచివాలయం , రైతు భరోసా కేంద్రం నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంటు అడిగితెలుసుకున్నారు . ఏడాదిగా పనులు జరగడం లేదని తెలుసుకుని కాంట్రాక్టర్ పిలిచి బిల్లు ఎంత రావాలని ప్రశ్నించారు . బిల్లులు పెండింగ్ లేవని కాంట్రాక్టర్ వివరించారు . వెంటనే పనులు ప్రారంభించకపోతే కాంట్రాక్టరు హిట్లిస్టులో పెట్టి భవిష్యత్తులు పనులు చేయకుండా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నిధులు మంజూరు చేసే బాధ్యత నేను తీసుకుంటాను పనులు మీరు చెయ్యండని చెప్పారు . మూడు గ్రామాల్లో వినతులు స్వీకరించారు . త్వరితగతిన వినతులు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ పి . లీలా కృష్ణ , పాడేరు ఎంపిడి ఓ సాయి నవీన్ , ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఇ ప్రకాష్ , ఎ ఇ విజయ కుమార్ , ఎం ఇ ఓ సరస్వతి దేవి , ఎంపిటిసి కనకాలమ్మ , డి.గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబు , డేగల వీధి సర్పంచ్ కె . సన్నిబాబు , తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క ఫోరియలలోని వివరములు మరియు మరిన్ని వివరములకు www.scrailwayindia.gov.in వంకు కూడా చూడవచ్చు.

ఇ-ఆక్షన్ నోటీస్ నెం. : బజెట్-03-2022-23, తేది : 13-09-2022.

భారత రాష్ట్రపతి సీనియర్ డివిజనల్ కమ్మర్షియల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ వారు భారత పౌరులు మరియు వ్యాపార సంస్థల నుండి 18 సంఖ్యల్లలు ప్రయోగ వ్యర్థాలు తుక్కు, ఉపయోగించిన మోటార్ వాహనాలు, ఇతర వ్యర్థాలు మొదలైన ఈ-ఆక్షన్ నోటీస్ మరియు ఆన్ లైన్‌లేమ్స్ www.ireps.gov.in ద్వారా ఫిబ్రవరి 52 ఆర్‌ఎమ్‌లో ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా వేలం నిర్వహించబడుతుంది. ఈ వేలం నిర్వహించబడుతుంది. 11 మొబైల్ ఈ-వ్యర్థాల లోపల మరియు బయట ప్రకటనలు నిర్వహించి కాంట్రాక్టు పీపీ సిస్టం ద్వారా (అయిదు బిడ్డ్ విధానం) 19 స్టేషన్లలోని షెడ్‌లోపాములపై జంగిల్ద్ ద్వారా ప్రకటనలు ప్రసారం కొరకు 5 సంవత్సరములు కాంట్రాక్టు కాయుమిక్షి నీల్ల బెంచర్ల ఆహ్వానిస్తున్నారు.

ఈ-ఆక్షన్ నిమ్మాలు దిగువ తెలుపబడినది

కాంట్రాక్టు తరగతి	వివరములు	ఆక్షన్ ప్రిమ్మాలు తేది మరియు సమయం
పట్టాలకి కాంట్రాక్టులు (మొబైల్ ఆప్షులు)	క్లిక్ నెం. 12714/13, 17215/16, 17255/56, 12787/88, 17231/32, 17247/48, 12775/76, 17225/26, 12744/43, 17211/12, 12711/12, & 12749/50, 17219/20, లోపల లయన్ ప్రకటన ప్రకటన.	19-09-2022 వర్ 14:00 గంటలకు
ఏటీం కాంట్రాక్టులు	గుడూరు డీకాల, ఒంగోలు, గుడివాడ, ఏలూరు, కాకినాడ టౌన్, నంది, పెంగరాడుపురం, బాపట్ల, నిడదవోలు, కాకినాడ పోర్టు, అద్దంకి, తేపటపల జంక్షన్, తణుకు, పాలకొల్లు ప్రెట్స్ స్టేషన్లు.	21-09-2022 వర్ 14:00 గంటలకు
ఏటీం కాంట్రాక్టులు	మచిలీపట్నం, పవకోట్, నోడాయపేట, విజయవాడ, కొత్తపూర్, గొదావరి, డ్రాక్షరాజ్, అవనిపు, పెనమలూరు, కర్ప్‌పట్నం రోడ్డు, యలమంచలి, ఆకివీడు, పిరవరం, కైకలూరు, పిడదవోలు.	22-09-2022 వర్ 14:00 గంటలకు
జంగిల్ద్ ద్వారా అడ్వర్టైజ్‌మెంట్	రాజమండ్రి, తెనాలి, నెల్లూరు, ఒంగోలు, పొమ్మర్రుకోలు, గుడూరు, ఏలూరు, ఫీమవరం టౌన్, కాకినాడ టౌన్, చీరాల, అరకాపల్లి, తుని, తాడేపల్లిగూడెం, నర్సాపూర్, ఫీమవరం, గుడివాడ, అద్దంకి, నిడదవోలు మరియు కాకినాడ పోర్టు.	26-09-2022 వర్ 14:00 గంటలకు
ఏటీం కాంట్రాక్టులు	మధురానగర్, రాయపరెడ్డిపు, గుర్లదర్లు, చింతలపూడి, తేమరేలు, చెర్లేలు, వల్లూర్, కుంబేపు, కృష్ణ కెనాల్, రాయపపాడు, పిదవర్లపూడి	27-09-2022 వర్ 13:00 గంటలకు
ఏటీం కాంట్రాక్టులు	వేపపాలెం, బంగారుపాడు, జగ్గయ్యపేట, వెంకటాచలం, నెల్లూరు సౌత్, ైర్లెడ్ ఆఫీస్స్ కోవూరు రోడ్డు, గుర్లదర్లేట్, విజయవాడ, సెంబ్‌ఎస్ ఆఫీస్/(ఎస్‌ఎస్‌ఈ) విజయవాడ, ైర్లెడ్ ఆఫీస్స్, కోవూరు, చిమర్ విజయవాడ స్టేషన్, విజయవాడ ఏఒఫ్ 2ం. 1, విజయవాడ తాడేపల్లి ఎంట్రన్స్, విజయవాడ ఆఫ్ బ్యాంగ్ ఆఫీస్.	28-09-2022 వర్ 14:00 గంటలకు

1. డిజిటల్ సంతకం కలిగి ఉండాదం బ్యిడర్ యొక్క బాధ్యతగా పరిగణించబడలేదు.
2. బ్యిడర్ ప్లేట్ ఫ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతాను తెరిచి బిడర్‌ఆక్‌ఎస్‌కు అనుసంధానం చేయుకులేదు.
3. ఈ-ఆక్షన్‌లో పాల్గొనుట కొరకు ఇన్‌ఫ్‌ఎస్ మెబర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. తద్వారా భాగస్వామ్య రైల్వేలను ఈ-వేలంలో పాల్గొనుటకు ఎటువంటి ఆటంకములు కలుగవు.
4. పైన తెలిపిన ఈ-వేలం నమయములు బిడర్‌ఆక్‌ఎస్ వెబ్‌సైట్ నందలి దిగువను నందు (www.ireps.gov.in) లభ్యంచును. దయచేసి గమనించి తదుపుగుణంగా పాల్గొనవలెను.

ఈ-ఆక్షన్ విధముంలో కలుగు సాంకేతిక ఇబ్బందులకు రైల్వే బాధ్యత వహించదు. బ్యిడర్లు బిడర్‌ఆక్‌ఎస్ ఇన్‌ఫ్‌ఎస్ నందు (www.ireps.gov.in)లోని ఏజీల్ గా లభమున్నది నేనగిపస్తే బాల్‌లో లభంచు విధంగా లిల్లంగ్ సెంబర్ లింకు ద్వారా యూజర్ మ్యాన్యువల్‌ను చదిలి-రిపరించలవలెనని సూచించడమైనది. తద్వారా ఈ-ఆక్షన్ విధానం తెలుసుకొని పాల్గొనవలెను.

A1097 సీనియర్ డివిజనల్ కమ్మర్షియల్ మేనేజర్, విజయవాడ.

అక్టోబర్ 11 నుండి ఫీఫా మహిళల ఫుట్‌బాల్ పోటీలు

విజయవాడ, (పీఐబీ): భారతదేశం లో ఫెడరేషన్ ఇంటర్ నేషనల్ డి ఫుట్ బాల్ అసోసియేషన్ (ఎఫ్‌ఐఎఫ్‌ఎ- 'ఫీఫా') అండర్ 17 మహిళ ప్రపంచ కప్ 2022 కు అతిథ్యం ఇవ్వడం కోసం గ్యారంటీల పై సంతకాలు చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదాన్ని తెలిపింది.

ఫీఫా యు-17 మహిళల ప్రపంచ కప్ 2022 ను భారతదేశం లో ఈ సంవత్సరం అక్టోబర్ 11వ తేదీ నాటి నుండి అదే నెల 30వ తేదీ మధ్య కాలం లో నిర్వహించడం జరుగుతుంది. ప్రతి రెండు సంవత్సరాల కు ఒకసారి జరిగే ఈ ఆట ల పోటీ ల తాలూకు ఏడో సంచిక కు భారతదేశం మొట్టమొదటి సారి గా అతిథ్యాన్ని ఇవ్వనుంది. ఫీఫా అండర్-17 మెన్స్ వరల్డ్ కప్ 2017 నుండి లభించిన సకారాత్మకమైన వారసత్వాన్ని ముందుకు తీసుకు పోతూ, దేశం మహిళల ఫుట్ బాల్ లో ఒక మహత్వపూర్ణమైన ఘట్టాన కి సంసిద్ధం అవుతున్నది. ప్రపంచవ్యాప్తం గా అత్యుత్తమ యువ మహిళా ఫుట్ బాల్ క్రీడాకారులు ఈ కార్యక్రమం లో పాలుపంచుకొని, ప్రతిష్టాత్మకమైన ట్రోఫీ ని గెలుచుకోవడం కోసం వారి వారి నైపుణ్యాల ను కనబరచనున్నారు.

ఆర్థిక వ్యయం: అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఎఐఎఫ్‌ఎఫ్) కు ఆట మైదానాల యొక్క నిర్వహణ, క్రీడా మైదానం లో ఆసీనులయ్యే ప్రేక్షకుల సౌమర్థ్యం, శక్తి మరియు కెబుల్ ను ఏర్పాటు చేయడం, మైదానాల మరియు శిక్షణ స్థలాల నిర్మాణం మొదలైన కార్యకలాపాల కోసం 10 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్ (ఎన్‌ఎస్‌ఎఫ్ స్) యొక్క సహాయ పథకం రూపం లో బడ్జెటులో జరిపిన కేటాయింపు నుండి భరించడం జరుగుతుంది

సహాయ పథకం యొక్క లక్ష్యాలు: ఫీఫా యు-17 ఏమెన్స్ వరల్డ్ కప్ ఇండియా 2022 కు దేశం లోని మహిళ ఫుట్ బాల్ క్రీడ ను పటిష్ట పరచే సామర్థ్యం ఉంది.

ఫీఫా అండర్-17 పురుషుల ప్రపంచ కప్ 2017 నుండి లభించిన సకారాత్మకమైన వారసత్వాన్ని ముందుకు తీసుకు పోతూ, దేశం మహిళల ఫుట్ బాల్ లో ఒక మహత్వపూర్ణమైన ఘట్టాన కి సంసిద్ధం అవుతున్నది. ప్రపంచవ్యాప్తం గా అత్యుత్తమ యువ మహిళా ఫుట్ బాల్ క్రీడాకారులు ఈ కార్యక్రమం లో పాలుపంచుకొని, ప్రతిష్టాత్మకమైన ట్రోఫీ ని గెలుచుకోవడం కోసం వారి వారి నైపుణ్యాల ను కనబరచనున్నారు. ఒక సకారాత్మకమైన సంప్రదాయాన్ని నెలకొల్పడం కోసం ఈ కింది లక్ష్యాల ను సంకల్పించుకోవడమైంద

ఫుట్ బాల్ జగత్తు లో మరియు నిర్ణయాలు తీసుకొనే సంస్థలలో మహిళ ప్రాతినిధ్యాన్ని పెంచడం.

భారతదేశం లో మరింత మంది అమ్మాయిల కు ఫుట్ బాల్ ఆడేందుకు ప్రేరితులను చేయడం.

చిన్న వయస్సు నుండే నమనమైన ఆట తాలూకు ఆకళింపు ను నరళం చేసేవిసి బాలికలు, బాలుర భేదభావానికి అతీతం గా ఈ ఆట లో పాల్గొనేందుకు స్థైర్యాన్ని ఇవ్వడం

భారతదేశం లో మహిళ కోసం ఫుట్ బాల్ క్రీడ తాలూకు స్థాయి ని మెరుగు పరచేందుకు ఒక ఆదకాశాన్ని ప్రసాదించడం

మహిళలు పాల్గొనే క్రీడ యొక్క వాణిజ్య విలువ ను మెరుగుపరచడం.

ఔచిత్యం: ఫీఫా అండర్-17 మహిళల ప్రపంచ కప్ అనేది ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం. మరి దీని ని భారతదేశం లో మొట్టమొదటిసారి గా నిర్వహించడం జరుగుతుంది. ఇది యువజనులను మరింత ఎక్కువ సంఖ్య లో క్రీడల లో పాలుపంచుకొనేటట్లు ప్రోత్సహిస్తుందిటీ అంతేకాక, భారతదేశం లో ఫుట్ బాల్ క్రీడ వృద్ధి చెందడం లో కూడాను సహాయకారి కాగలదు. ఈ కార్యక్రమం భారతదేనా కి చెందిన అమ్మాయిల లో ఫుట్ బాల్ ను వారికి నచ్చిన ఒక క్రీడ గా ప్రోత్సహించడం ఒక్కటే కాకుండా, దేశం లోని అమ్మాయిలు, మహిళలు ఫుట్ బాల్ అన్నా, సాధారణం గా ఆడే ఇతర ఆటలన్నా ఆదరణ ను కనబరచడాన్ని సరళతరం చేయనుంది.

పూర్వరంగం: ఫీఫా యు-17 మహిళల ప్రపంచ కప్ అనేది ఫీఫా ద్వారా 17 ఏళ్ల వయస్సు లేదా అంత కంటే తక్కువ వయస్సు కలిగిన మహిళా కీడాకారుల కోసం నిర్వహిస్తున్నటువంటి ఒక ప్రపంచ చాంపియన్ షిప్. ఈ క్రీడల ను నిర్వహించాడాన్ని 2008వ సంవత్సరం లో ప్రారంభించడం జరిగింది. ఈ పోటీ ని సరి సంఖ్య కలిగిన సంవత్సరం లో నిర్వహించడం జరుగుతున్నది. దీని ఆరో సంచిక ను ఉరుగ్వే లో 2018వ సంవత్సరం లో నవంబర్ 13వ తేదీ నాటి నుండి అదే ఏడాది లో డిసెంబర్ 1వ తేదీ మధ్య కాలం లో జరిపారు. ఫీఫా అండర్-17 మహిళల ప్రపంచ కప్ యొక్క వర్తమాన విజేత గా స్పెయిన్ ఉన్నది. ఫీఫా అండర్-17 ఏమెన్స్ వరల్డ్ కప్ ఇండియా 2022 ఈ టోర్నమెంట్ యొక్క ఏడో సంచిక కాగలదు. దీనిలో భారతదేశం సహా 16 జట్లు పాలుపంచుకోనున్నాయి. అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఎఐఎఫ్‌ఎఫ్) ఈ పోటీల యొక్క మ్యాచ్ లను మూడు స్థానాల నిర్వహించదలచుకొన్నట్లు ప్రతిపాదన చేసింది. ఆ మూడు స్థానాల లో ఏవేని ఉన్నాయి అంటే అవి (ఎ) భువనేశ్వర్ (బి) నవీ ముంబయి మరియు (సి) గోవా లు. భారతదేశం 2017వ సంత్సరం లో అక్టోబరు 6వ తేదీ మొదలుకొని అదే నెల లో 28వ తేదీ వరకు దేశం లోని న్యూ ఢిల్లీ, గువాహటీ, ముంబయి, గోవా, కోచి మరియు కోల్ కాతా వంటి ఆరు వేరు వేరు స్థలాల లో ఫీఫా అండర్ -17 మెన్స్ వరల్డ్ కప్ ఇండియా-2017 కు ఫలప్రదం గా ఆతిథ్యాన్ని ఇచ్చింది.

సిజిహెచ్ఎస్ కార్యకలాపాలకు అదనపు డైరెక్టర్ నియమించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మన్సుక్ మాండవ్య ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో సిజిహెచ్ఎస్ కార్యకలాపాలకు ప్రత్యేక అదనపు డైరెక్టర్‌ను నియమించాలని మరియు విశాఖపట్నంలో సిజిహెచ్ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో అత్యధిక కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సిజిహెచ్ఎస్) లబ్ధిదారులు ఉన్నారని, ఎనిమిదేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినప్పటికీ , ప్రస్తుతం హైదరాబాద్‌లో నియమితులైన సిజిహెచ్ఎస్ అదనపు డైరెక్టర్ మాత్రమే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో సిజిహెచ్ఎస్ కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నారని ఎంపీ జీవీఎల్ కేంద్ర మంత్రికి స్వయంగా అందచేసిన లేఖలో తెలియచేసారు.

అన్ని ఇతర దక్షిణాది రాష్ట్రాలకు సిజిహెచ్ఎస్‌కు ప్రత్యేక అదనపు డైరెక్టర్లు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్‌లో సిజిహెచ్ఎస్‌కి ప్రత్యేక కార్యాలయం లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న మరియు బి రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిజిహెచ్ఎస్ సేవలను అందించడంలో వివరీత జాప్యం జరుగుతోందని జీవీఎల్ పేర్కొన్నారు.

120 కంటే ఎక్కువ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున అదనపు డైరెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన సిజిహెచ్ఎస్ కార్యాలయాన్ని ఏర్పరచుటకు విశాఖపట్నం సరైన స్థలం అని లేఖలో ఎంపి జీవీఎల్ పేర్కొన్నారు.

విశాఖపట్నంలో రెండు అదనపు సిజిహెచ్ఎస్ (వెల్‌నెస్ సెంటర్) ఆమోదముకు కోరిన ఎంపీ జీవీఎల్

విశాఖపట్నం నగరంలో కేవలం రెండు సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఉండగా నగరంలో దాదాపు 28,000 సిజిహెచ్ఎస్ లబ్ధిదారులు ఉన్నారని, సిజిహెచ్ఎస్ కార్డుదారులు, లబ్ధిదారుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని విశాఖకు మరో రెండు సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు మంజూరు చేయాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర మంత్రిని కోరారు.

మంత్రిని కలిసిన అనంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ తన అభ్యర్థనలకు మంత్రి సానుకూలంగా స్పందించారని, విశాఖపట్నంలో సిజిహెచ్ఎస్‌కు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయడం వల్ల శస్త్ర చికిత్సలు, ప్రత్యేక చికిత్సలు, బిల్లుల రీయింబర్స్‌మెంట్, మందుల జారీ తదితరాలకు వేగంగా అనుమతులు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. రెండు కొత్త సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ కేంద్రాలు సిజిహెచ్ఎస్ లబ్ధిదారులకు సేవల నాణ్యతను మెరుగు పరుస్తాయని మరియు లబ్ధిదారులకు సమీపంలోనే సేవలు అందజేయడతాయని ఎంపీ జీవీఎల్ తెలిపారు.

అన్‌అకాడెమీ ద్వారా నేష్కుకుని నీట్ యూజీ 2022 పరీక్షలో అర్హత సాధించిన 10600 మందికి పైగా విద్యార్థులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో అతిపెద్ద లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ 'పేరు తెచ్చుకుంది అన్‌అకాడమీ. ఇప్పటికి విద్యార్థులకు ఎన్నో సేవలు అందిస్తున్న అన్‌అకాడమీ.. ఇటీవల విడుదలైన నీట్ యూజీ పరీక్షల్లో సంచలన విజయాలు నమోదు చేసింది. అన్‌అకాడమీ ద్వారా పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు నీట్ పరీక్షల్లో అద్భుతమైన విజయాలు నమోదు చేశారు. 10600 మందికి పైగా విద్యార్థులు అన్‌అకాడమీ ద్వారా పాఠాలు నేర్చుకుని నీట్ యూజీ 2022 పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. దీనిద్వారా భారతదేశంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులను అభ్యసించడానికి పీరంతా అర్హత సాధించారు.

ఆంధ్రప్రదేశ్‌లో డెలివరీ సెంటర్ ఫౌండర్‌తో కలిసి భారతీదేశంలో అతిపెద్ద మహిళా డెలివరీ స్టేషన్‌ను ప్రారంభించిన అమెజాన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అర్థవంతమైన పని అవకాశాలతో మహిళలకు సాధికారత కల్పించాలనే తన నిబద్ధతకు కట్టుబడి, అమెజాన్ ఇండియా నేడు భారతదేశంలో తన అతిపెద్ద మహిళా డెలివరీ స్టేషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో డెలివరీ సర్వీస్ పార్టనర్ ద్వారా నిర్వహించనున్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ డెలివరీ కేంద్రం రాష్ట్రంలో రెండవది. పందుగ సీజన్‌కు సిద్ధంగా ఉన్న అమెజాన్, ఈ ప్రాంతం నుంచి సుమారుగా 50 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలను అందించనుంది. మోరంపూడి, లాలాచెరువు, దానవాయిపేట, ప్రకాశ్ నగర్, తిలక్ రోడ్డు మరియు ఇతర ప్రాంతాలలోని వినియోగదారులకు అమెజాన్ ప్యాకేజీలను అందించేందుకు ఈ కేంద్రం సహకరించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి మహిళా డెలివరీ స్టేషన్‌ను గుంటూరు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో 2021 నవంబర్‌లో ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ డెలివరీ స్టేషన్‌ను ప్రారంభించడం ద్వారా పందుగ సీజన్‌కు ముందుగానే అమెజాన్ ఇండియా వినియోగదారులకు మరింత చేరువకావడమే కాకుండా, డెలివరీ సర్వీస్ భాగస్వాములు, వారు తీసుకునే అసోసియేట్‌లకు వృద్ధి మరియు పని అవకాశాలనూ

పోక్సో కోర్టు పీపీగా పితాని

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా ప్రముఖ న్యాయవాది పితాని శ్రీనివాసరావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పితాని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని ఆయన స్వగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ఇది చాలా గౌరవమైన పదవని దీనికి వన్నె తేవాలని సూచించారు వృత్తి పట్ల అంకితభావం వలనే పితానికి ఈ పదవి దక్కిందని ద్వారంపూడి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని పితానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పీపీగా ఎంపికైన శ్రీనివాసరావు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఈ పదవికి ఎంతో సహకరించాలన్నారు. కాకినాడ పోక్సో కోర్టుకు పీపీగా తనను నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్గా ఈ కాలంలో తన వంతు న్యాయ సహాయం అందిస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రి వేణుగోపాలకృష్ణకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పితాని శ్రీనివాసరావు తిరిగి శాలువాతో సన్మానం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వానంశెట్టి రాజేశ్వరరావు, పీపీలు గెద్దాడ వెంకటేశ్వరరావు, ఆదిత్య కుమార్, న్యాయవాదులు చక్రవర్తి సుబ్బారావు, నాయకులు పంపన మురళి, అడపా ఏసు, బొంతు లీలా కృష్ణ, గుడాల బుజ్జి, గణపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజం కోసం కలిసి రావాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మద్యానికి బానిసలైన వారిని వ్యసనం నుండి విముక్తి కలిగించడమే విముక్తి స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పేర్కొన్నారు. బుధవారం మునగపాక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అధికారులు సర్పంచుల తో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మద్యపానం మూలంగా ఎంతోమంది నష్టపోతున్నారని, ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి, వ్యాపారం, కుటుంబ సమస్యల మూలంగా ఒత్తిడికి గురై కొందరు మద్యానికి అలవాటు పడుతున్నారని, మరికొంతమంది ఫ్యాషన్ కోసం మద్యపానం చేస్తున్నారని చెప్పారు. ఏదైనా మద్యపానం వ్యక్తులతో పాటు సమాజానికి కూడా హానికరమని చెప్పారు. వారిని మద్యం నుంచి దూరం చేసేందుకు తిరిగి కొత్త జీవితంలోకి అడుగు పెట్టేందుకు విముక్తి సంస్థ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుపాక మండలాన్ని మోడల్ మండలంగా ఎంచుకున్నట్లు వెల్లడించారు. మద్యపానం వలన మనిషి ఆరోగ్యం పాడవుతుందని, జ్ఞానం నశిస్తుందని దానివల్ల రోడ్డు ప్రమాదాలు, గృహ హింస, హత్యలు మొదలైనవి జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అన్నారు. మద్యానికి బానిసలైన వారిని గుర్తించి వారిచేత మద్యం మానిపించి సమాజానికి మేలు చేయాలనేదే విముక్తి ఆశయం అని చెప్పారు. మండలంలోని సర్పంచులు అందరూ సంస్థకు తమ సహాయం, ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ సమావేశంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ లిఖిత, డి- ఎడిక్షన్ సెంటర్ డాక్టర్ కృష్ణ, తాసిల్దార్ బాబ్జి, ఎంపీడీవో రవి, ఈవో ఆర్ డి ఈశ్వర్, మండలంలోని 11 మంది సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

స్వాత్మానందేంద్రను కలిసిన వరల్డ్ బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ప్రతినిధులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామిని బుధవారం ఢిల్లీలో వరల్డ్ బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ప్రతినిధులు కలిశారు. బ్రాహ్మణ సమాజం ఆరాధించే పరశురాముడు చేత పట్టిన అస్త్రాన్ని స్వామీజీకి అందించారు. వరల్డ్ బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ప్రతినిధులు దేశవ్యాప్తంగా తాము చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కేసీ పాండే, ఢిల్లీ శాఖ అధ్యక్షులు బల్దేవ్ శర్మ, ఉపాధ్యక్షులు కూనపులి సుబ్బారావు తదితరులు స్వామీజీని కలిసిన వారిలో ఉన్నారు. అలాగే విదేశీ వ్యవహారాల శాఖ ఓఎస్డీ (రాష్ట్రాలు) సీ రాజశేఖర్, ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు వర్ధమాని సత్యప్రసాద్, కోశాధికారి మంచిరాజు లహరి, జీఎంఆర్ సంస్థ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రా హైర్మన్ బీవీఎన్ రావు, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ కె.నారాయణరావు, కార్పొరేట్ అఫైర్స్ విభాగం ఉపాధ్యక్షులు ఎన్.రామకృష్ణ తదితరులు స్వాత్మానందేంద్ర స్వామిని కలిశారు. స్వధర్మ వాహిని సంస్థ ద్వారా చేపట్టదలచిన ధర్మ ప్రచార ప్రణాళికను వీరికి స్వామీజీ వివరించారు. అలాగే ఈనెల 26వ తేదీ నుండి విశాఖ శ్రీ శారదాపీఠంలో ప్రారంభం కానున్న శ్రీ శారదా సరస్వతీ రాజశ్యామల శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎస్సీ , ఎస్టీ లకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పోలీస్ అధికారులకు సూచించారు . బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఎస్సి ఎస్టి (పి. ఓ. ఏ) యాక్ట్ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది .

ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను , పెండింగుకు గల కారణాలను పోలీస్ అధికారులతో చర్చించారు. సుదీర్ఘ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించి తెలియజేయాలన్నారు . ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ (పీఓఏ), ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (పీసీఆర్) చట్టాల కింద నమోదైన ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ సంబంధిత విషయాలలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ , పోలీస్ అధికారులకు అవసరమైన సహకారం అందించి కేసులు ఏ స్థాయిలో పెండింగ్ ఉన్నా వాటి నమన్యను గుర్తించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు పరిష్కారంలో అవసరమైతే జిల్లా జడ్జ్ తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించే పరిహారంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది జిల్లాలో ఇప్పటివరకు 30 కేసులలో 101 మంది బాధితులకు రూ.1.83 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 628 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వాటిలో 125 కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉండగా, 628 కేసులు పెండింగ్ ట్రయల్ దశలో ఉన్నాయన్నారు.

అత్యధికంగా కుల ధృవీకరణ పత్రాలు పెండింగ్ ఉన్నాయని, కుల ధృవీకరణ పత్రాలు జారీచేసే విషయంలో ఆర్డీలు, తహశీల్దార్లు అలసత్వాన్ని ప్రదర్శించరాదన్నారు. జిల్లాలో మొదటి సారిగా 15 ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వ ఉపాధి కల్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు . పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. 2020 సంవత్సరానికి ముందు గల అన్ని పెండింగ్ కేసులు పూర్తి వివరాలతో తదుపరి సమావేశానికి అందజేయాలని అధికారులకు ఆదేశించారు.

ఎమ్మెల్సీ రవీంద్రబాబు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కన్నా ఎక్కువ పెండింగ్ ఉన్న కేసులను ప్రత్యేకంగా పరిశీలించి న్యాయం చేయాలన్నారు. మీటింగ్ సమయంలో కేసుల సంఖ్య తో పాటు వాటి వివరాలను కూడా సమర్పించాలని సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టరుకు సూచించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రవీంద్రబాబు, జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి రమణమూర్తి, పలువురు ఏసీపీలు, కమిటీ సభ్యులు పీ. మల్లేశ్వరరావు, వీ. జోషప్, సీ.హెచ్.సత్యం , ఇతర అధికారులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది నుంచి వైద్య కళాశాల

విజయనగరం : వచ్చే ఏడాది నుంచిప్రభుత్వ వైద్యకళాశాల తరగతులుప్రారంభమవుతాయని జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. ప్రస్తుత జిల్లా కేంద్రాసుపత్రిలోనే బోధనాసుపత్రి ప్రారంభం కానుండటంతో, అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. జిల్లా కేంద్రాసుపత్రి ఆవరణలో, రూ.3.60 కోట్లతో నిర్మించనున్న ఓపీ రిజిస్ట్రేషన్ బ్లాక్ భవన సముదాయానికి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి బుధవారం భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ, ప్రస్తుత జిల్లా కేంద్రాసుపత్రి, భోపా ఆసుపత్రిని బోధనాసుపత్రిగా మార్చేందుకు రూ.8.50 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో ఈ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి, వైద్య కళాశాల ప్రారంభమైన వెంటనే, ఇక్కడే అత్యాధునిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. మన జిల్లా వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు, ప్రభుత్వం వైద్య రంగంలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని చెప్పారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. ఒకవైపు ప్రభుత్వ వైద్య కళాశాలకు శాశ్వత భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, అయినప్పటికీ జిల్లా భవన రాలను గుర్తించి, వచ్చే ఏడాది నుంచే తాత్కాలిక భవనంలో వైద్య కళాశాలను ప్రారంభించనున్నారని ఛైర్మన్ చెప్పారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వచ్చే ఏడాదినుంచే దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం, ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వైద్య కళాశాలను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వ హయాంలో త్వరలో ఇది ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దీనివల్ల పేదలకు మరింత మెరుగైన వైద్యం జిల్లాలోనే అందుబాటులోకి వస్తుందని ఎంపి అన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, జిల్లా కేంద్రాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సీతారామరాజు, ఏపీఎంఎస్ఐడీసి ఎస్ఇ ఎస్.శివకుమార్, ఇఇ సత్యప్రభాకర్, పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమణలు స్వాధీనం చేసుకుని దిశలో అధికారులు

విజయవాడ, (ఆర్ఎన్ఐ): ప్రభుత్వ భూములు, గ్రామ కంఠాలు, చెరువులు, సీటికుంటలు,నీటి వనరులు, స్మశానాలు, కృష్ణానది కరకట్ట పై ఆక్రమణలు,ఇతర స్థలాలు ఆక్రమించుకుని కట్టడాలు చేస్తే కూల్చాలిందే నని నిన్న హై కోర్ట్ స్పష్టం చేయటంతో ఆక్రమణ దారుల్లో గుబులు మొదలైంది. 30 -40 సంవత్సరాలైన ప్రభుత్వం క్రమబద్ధీకరించని స్థలాల్లోని కట్టడాలు కూల్చి వెయ్యాలిందేనని హైకోర్టు ధర్మాసనం ధృఢంగా తేల్చి చెప్పడంతో అందోళన మొదలయ్యింది. అక్రమణలపై అనేక వ్యాజ్యాలు కోర్టులో పెండింగ్ లో ఉండగా వాటిని అంశాలవారిగా విభజించి నేడు, గురువారం,వచ్చే సోమవారానికి వాయిదా వెయ్యటంతో అక్రమణ దారులు తప్పించుకునే దారులు వెతుక్కోవటం మొదలైంది. ఓట్ల వ్యవస్థ మూలంగా ఏర్పడిన మొహమాటం,ప్రజాప్రతినిధిగా ఎన్నికైన కొందరు ఉన్న అక్రమణలు దారులను తెలుసుకుని బినామి పేర్లతో అక్రమించుకోవటం,లేదా అమ్మివేయ్యటం సాధారణంగా మారిందని సీనియర్ నేతలు పేర్కొంటున్నారు.కొన్ని జిల్లా కేంద్రంలో పార్కులు అక్రమణ చేసి పక్కా భవంతులు కట్టటం,కొన్ని చోట్ల పార్కులు,చెరువులు ప్లాట్లుగా నకిలీ పట్టాలు ఇచ్చి అక్రమణలు చేసి అమ్మిన సందర్భాలు అనేకం అని అంటున్నారు.అందరు అధికులు వున్నా ఇలాంటి అక్రమాలు చూసి చూడనట్లు ఉండటంతో అడ్డుఆదుపు లేకుండా అక్రమణలు వారి చేతుల్లోకి వెళ్లాయి.ఇలాంటి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ప్రజా ప్రయోజనాలకు వినియోగించే వచ్చని,వెంటనే అధికార యంత్రాంగం తగిన రీతిలో స్పందించాలని ప్రజలు కోరుకున్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుభప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24x7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.